

# హమ్మయ్య.. గట్టెక్కాం..!

- ఊపిరిపీల్చుకున్న అధికార యంత్రాంగం
- విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి



ఎన్నికల ప్రక్రియ ముగియంతో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎంలు, ఇతర సామగ్రిని తరలిస్తున్న సిబ్బంది

నెల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, క్లిష్టమైన ఎన్నికల క్రతువును జిల్లా అధికార యంత్రాంగం విజయవంతంగా పూర్తి చేసింది. దాదాపు రెండున్నర నెలలకుపైగా జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా అడుగడుగునా జాగ్రత్తలు తీసుకుంది. రాజకీయ పార్టీల నుంచి విమర్శలు వచ్చినా అన్నిటినీ ఓపిగ్గా పరిష్కరించుకుంటూ ముందుకు సాగింది. దాదాపు 18 వేలకుపైగా సిబ్బంది ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములయ్యారు. కొన్నిచోట్ల సమస్యలు ఏర్పడినా సిబ్బంది సహనం కోల్పోకుండా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. మార్చి 16వ తేదీన ఎన్నికల షెడ్యూల్ వెలువడిన రోజు నుంచి జూన్ 4వ తేదీ కౌంటింగ్ పూర్తయ్యే వరకూ జిల్లా ఎన్నికల యంత్రాంగం పకడ్బందీగా వ్యవహరించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎప్పటికప్పుడు కింది స్థాయి సిబ్బందికి పంపుతూ, వాటిపై అవగాహన కల్పిస్తూ ఆ ఆదేశాలు పటిష్ఠంగా అమలయ్యేలా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌తోపాటు ఎస్పీ ఆరీఫ్ హఫీజ్‌లు ముందుండి ఈ ప్రక్రియను నడిపించారు. వీరికి సీనియర్ ఐఏఎస్ అధికారులైన అబ్జర్వర్లు తోడవడంతో ఎక్కడా పొరపాట్లు దొర్లలేదు.

**● కొత్తవారు అయినా..!**

జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలతోపాటు నెల్లూరు పార్లమెంటుకు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించిన వారిలో చాలా వరకు కొత్తవారే. పార్లమెంటు స్థానానికి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం కలెక్టర్ హరినారాయణన్‌కు తొలిసారి కాగా, అసెంబ్లీ స్థానాలకు ఆర్‌వోలుగా వ్యవహరించడం జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, కమిషనర్, ఆత్మకూరు ఆర్డీవోకు తొలిసారి. అయినా జిల్లాలో పలువురు సీనియర్ అధికారులు గతంలో ఎన్నికల్లో పనిచేసిన అనుభవం ఉన్న వారు ఉండటంతో వారు ఆర్‌వోలకు పూర్తిగా సహకారం అందించారు. ఈ కారణంగానే పోలింగ్ రోజు ఎక్కడా వివాదాలు తలెత్తలేదు. 2019 ఎన్నికల్లో జిల్లాలో రెండు చోట్ల రీపోలింగ్ జరిగింది. ఈదఫా రీపోలింగ్‌కు అవకాశమే లేకుండా పకడ్బందీగా పోలింగ్ నిర్వహించారు.

**● ఉద్యోగులూ శభాష్**

ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మొదలు కౌంటింగ్ వరకూ వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించారు. పోలింగ్ ముందు రోజు కేంద్రాల వద్దకు చేరుకున్నప్పటికీ చాలా చోట్ల స్నానాలు చేసేందుకు సరైన వసతులు లేవు. కొన్నిచోట్ల సకాలంలో మంచినీరు, భోజనం దొరకలేదు. అయినా వీటన్నింటినీ భరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలోనూ కొన్నిచోట్ల గందరగోళం తలెత్తినా ఓపిగ్గా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిశాక ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చేందుకు ఆలస్యమైనా ఎక్కడా సహనం కోల్పోలేదు. రాజకీయంగా ఏ చిన్న విమర్శ రాకుండా ఉద్యోగులు తమ బాధ్యతలు నిర్వర్తించారు.

**● నేటితో ముగియనున్న కోడ్**

ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు పూర్తయిన 48 గంటల వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఆ తర్వాత దానిని ఎత్తి వేస్తూ గజిట్ విడుదల చేస్తారు. దీంతో రెండున్నర నెలలకుపైగా కొనసాగిన ఎన్నికల కోడ్ గురువారం ముగియనుంది. శుక్రవారం నుంచి సాధారణ జీవనం సాగించుకోవచ్చు. కోడ్ ఎత్తివేతపై అధికారులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.



**అందరికీ కృతజ్ఞతలు**


సార్వత్రిక ఎన్నికలు విజయవంతమయ్యేందుకు అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు ఎంతో సహకరించారు. వీరందరికీ కృతజ్ఞతలు. ఎన్నికల ప్రక్రియలో చిన్న పొరపాటు కూడా తలెత్తకుండా సిబ్బంది నిబద్ధతతో పనిచేశారు. చిన్న అవాంఛనీయ ఘటన కూడా జరగకుండా పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు నిర్వహించింది. ఇదే నిబద్ధతను యంత్రాంగం కొనసాగించాలని కోరుకుంటున్నా.

- ఎం హరినారాయణన్,
జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్

## అభ్యర్థులకు 'నో'టా!

- ఓటుతో వ్యతిరేకత చాటిన ఓటర్లు
- అసెంబ్లీకి 14,886 ఓట్లు
- నెల్లూరు పార్లమెంట్‌కు 15,577 ఓట్లు

నెల్లూరు (విద్య) : ప్రజాస్వామ్యంలో ఓటర్లకు కల్పించిన హక్కుల్లో నోటా కూడా ఒకటి. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులెవరూ నచ్చకపోతే నోటా మీద నొక్కి తనకెవరూ నచ్చలేదని సంకేతాలను అందించే అధికారం ఓటర్లకు ఉంది. దీనిపై ఓటర్లకు అవగాహన పెరగడంతో ఎన్నికల సమయంలో ఈ నోటాపై మొగ్గు చూపించే వారి సంఖ్య పెరిగిపోయింది. ప్రస్తుత ఎన్నికల్లో 30,463 మంది పోటీలో ఉన్న అభ్యర్థులను నోటాతో తిరస్కరించారు. నెల్లూరు పార్లమెంట్‌కు 15 మందిచ 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 115 మంది పోటీలో నిలిచారు. వీరికి వచ్చిన ఓట్ల గణాంకాలను పరిశీలిస్తే పార్లమెంట్‌కు 15,577 మంది, అసెంబ్లీలకు 14,886 మంది కలిపి మొత్తం 30,463 మంది ఓటర్లు నోటాకు జై కొట్టారు. అలాగే పార్లమెంట్‌తోపాటు అన్ని నియోజకవర్గాల్లోనూ బ్యాలెట్ నోటా ఓట్లు ఉన్నాయి. నెల్లూరు పార్లమెంట్‌లో 123, కోవూరులో 16, ఆత్మకూరులో 11, ఉదయగిరిలో 9, సర్వేపల్లిలో 5, కావలిలో 22, నెల్లూరు రూరల్‌లో 44, కందుకూరులో 15, నెల్లూరు నగరం లో 23 నోటా ఓట్లు పోలయ్యాయి. మొత్తం మీద పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా కూడా 268 మంది ఉద్యోగులు నోటా నొక్కారు.




**నియోజకవర్గాల వారీగా నోటాకు వచ్చిన ఓట్లు**

| నియోజకవర్గం | పోలైన ఓట్లు | నోటా |
|---|---|---|
| కోవూరు | 2,12,084 | 2,377 |
| ఆత్మకూరు | 1,79,819 | 2,347 |
| ఉదయగిరి | 1,98,086 | 2,072 |
| సర్వేపల్లి | 1,93,913 | 2,052 |
| కావలి | 1,96,402 | 2,030 |
| నెల్లూరురూరల్ | 1,89,769 | 2,016 |
| కందుకూరు | 2,04,202 | 1,025 |
| నెల్లూరుసిటీ | 1,71,765 | 967 |
| నెల్లూరు (ఎంపీ) | 13,60,072 | 15,577 |



మొదటి విజేతను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది

**'ఎవరు గెలిచినా మీదే గెలుపు'**

# విజేతలు వీరే!

- గూడూరు వాసికి మొదటి బహుమతి
- ముగ్గురికి ద్వితీయ బహుమతి
- ఆంధ్రజ్యోతి కార్యాలయంలో లక్కీడ్రా

నెల్లూరు (సాంస్కృతికం) : 'శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు?' అనే అంశంపై ఆంధ్రజ్యోతి- నిర్వహించిన లక్కీడ్రాకు పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లో ఏ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందుతుందో పాఠకుల నుంచే అంచనాలు వేస్తూ కూపన్లు స్వీకరించింది. అలా వచ్చిన వేలాది కూపన్లలో బుధవారం సాయంత్రం నెల్లూరులోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. గూడూరులోని హాస్పిటల్ రోడ్డులో ఉన్న ముంగర రవి అనే చందాదారుడు ప్రథమ బహుమతి కింద 10వేల రూపాయలు గెలుచుకున్నారు. అలాగే మూడు ద్వితీయ బహుమతులను నెల్లూరులోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పి.గాయత్రి, వేదాయపాళెం త్యాగరాజనగర్‌కు చెందిన తోటపల్లి వెంకటసుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేటకు చెందిన వంకా రఘురామయ్య విజేతలుగా నిలిచారు. వీరికి రూ.5వేలు చొప్పున బహుమతిని త్వరలో అందజేస్తారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజరు కే.హరికృష్ణ, ఎడిషన్ ఇన్‌చార్జి జి.రామకృష్ణ, సర్క్యులేషన్ ఇన్‌చార్జి ఆర్.నాగేశ్వరరావు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజరు రహీం, ఆంధ్రజ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

# దిగజారిన పొగాకు ధరలు

- రూ.350 నుంచి 330కి తగ్గిన వైనం
- ఆందోళనలో రైతులు

**కలిగిరి:** గతేడాది పొగాకు సాగు చేసిన రైతులకు కొనుగోళ్ల చివర్లో ధరలు పెరిగి లాభాలు తెచ్చి పెట్టాయి. 2022-23 పంట కాలంలో కలిగిరి వేలం కేంద్రంలో పొగాకు గరిష్ఠ ధర రూ.280 పలకగా, ఈ ఏడాది ప్రారంభం నుంచే రూ.230 నుంచి రూ.350 వరకు గరిష్ఠ ధర నమోదైంది. క్రమేపీ ధరలు పెరుగుతూ రావడం చూసి రైతులు తమవద్ద ఉన్న పొగాకును కొనుగోళ్ల చివర్లో విక్రయిస్తే మంచి ధర పలుకుతుందని ఎదురుచూస్తున్నారు. అయితే గత శనివారం కేజీ రూ.350 ధర పలికే సరికి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే తరువాత రోజు నుంచి రూ.20 మేర తగ్గించి రూ.330లకే కొనుగోలు చేస్తుండటంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక బేలుకి 150కేజీల వంతున పొగాకు బోర్డులో అమ్మకాలు జరుపుతున్న రైతులు తగ్గిన ధరతో ఒక్కొక్క బేలుకు రూ.3వేల మేర తాము నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇళ్లవద్ద ఇంకనూ 2మిలియన్ల కేజీలకు పైగా నిల్వలు ఉన్నాయని, కొనుగోలు కంపెనీ ప్రతినిధులతో బోర్డు అధికారులు సమావేశం నిర్వహించి, ధరలు తగ్గుముఖం పట్టకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# కంగ్రాట్స్ సార్!

- గెలిచిన నేతల నివాసాలలో సందడి
- తరలివచ్చిన టీడీపీ నాయకులు, అభిమానులు



నారాయణను సత్కరిస్తున్న బీద రవిచంద్ర



సోమిరెడ్డిని సత్కరిస్తున్న అభిమానులు



కాకర్ల సురేష్ దంపతులను సన్మానిస్తున్న బీద రవిచంద్ర



ఆనంను సన్మానిస్తున్న జనసేన నేతలు

**నెల్లూరు (వైద్యం), జూన్ 5 :** ఎన్నికలలో అఖండ విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ నేతల నివాసాల వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సందడి నెలకొంది. ప్రధానంగా నెల్లూరు నగరంలో ఉంటున్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, నివాసాలకు అభిమానులు భారీగా తరలివచ్చారు. జనసేన నేతలు కూడా తరలివచ్చి గెలిచిన నేతలను సన్మానించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర ప్రధన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్లు అనూరాధ, నందమండలం భానుశ్రీ, రాష్ట్ర నేతలు పోలంరెడ్డి దినేష్, మాలేపాటి సుబ్బానాయుడు తదితరులు పొంగూరు నారాయణకు జ్ఞాపికలు, బొకేలు ఇచ్చి గజమాలతో సత్కరించారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో విజయం సాధించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలోనూ సందడి నెలకొంది. ఆత్మకూరులో గెలుపొందిన ఆనం రామనారాయణరెడ్డి నివాసంలోనూ అభిమానులు, నేతల సందడి నెలకొంది. కోవూరులో మంచి మెజారిటీతో గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని జనసేనా నేత గునుకుల కిశోర్, ఇతర నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సత్కరించారు. అలాగే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను ఆయన నివాసంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులు కలిశారు. ఈ సందర్భంగా వారిని బీద దంపతులు సత్కరించారు.

# ఐదేళ్లుగా అరకొరే..!

- భూసార పరీక్షలపై ప్రభుత్వం మీనమేషాలు
- గతేడాది 7,933 నమూనాల సేకరణ
- రైతులకు ఇప్పటికీ అందని ఫలితాలు
- ఖరీఫ్ ప్రారంభమవుతున్నా కేటాయించని లక్ష్యాలు



భూసార పరీక్ష కేంద్రంలో మట్టి నమూనాల పరీక్షలు చేస్తున్న ఏవో (ఫైల్)

**నెల్లూరు(వ్యవసాయం), జూన్ 5 :** భూసారం పెంచి అధిక దిగుబడులు సాధిం చేందుకు రైతులకు చేయూతనివ్వా ల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లగా మీనమేషాలు లెక్కిస్తోంది. ఏ ఏడాదికి ఆ ఏడాది మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాల నివేదికలను రైతులకు అందజేసి భూసారం పెంచేందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సి ఉంది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రక్రియకు నీళ్లొదిలేసింది. గత ఏడాది 7.933 నమూనాలు సేకరించినా అందుకు సంబం ధించిన పరీక్షల ఫలితాలు నేటికీ సంబంధిత రైతులకు అందలేదు. ఇదిలాఉండగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా ఇప్పటికీ నమూనాల సేకరణ లక్ష్యాలను కేటాయించలేదు. సాధారణంగా ప్రతి ఏటా ఏప్రిల్, మే నెలల్లో మట్టి నమూనాలను సేకరించాలి. జిల్లాలో పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి జిల్లా అధికారులు సూచించిన వివరాల ఆధారంగా మండలాల వారీగా ప్రభుత్వం మట్టి నమూనాల సేకరణ లక్ష్యాలను నిర్ణయిస్తోంది. మండలాల వారీగా సేకరించిన నమూనాలను జిల్లా కేంద్రాల్లోని పరీక్ష కేంద్రానికి తరలిం చాలి. ఫలితాలకు అనుగుణంగా రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలి. కార్బన్, పొటాష్, నైట్రోజన్, ఫాస్పరస్ వినియోగా నికి సంబంధించిన వివరాలు తెలియ జేస్తూ కార్డులు అందించాలి. అయితే ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పరీక్షలన్నీ ఆగిపోయాయి. నియోజకవర్గానికి ఒక అగ్రి ల్యాబ్ ఏర్పాటు చేసినప్పటికీ ఉపయోగం లేకుండాపోయింది. గతేడాది జూలైలో జిల్లాకు దాదాపు 7,450 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా నిర్ణయించింది. అయితే 7,933 నమూనాలను సేకరించినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. పరీక్షలన్నీ పూర్తయ్యాయని ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉందని జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి అంటున్నారు. ఇప్పటి వరకు దాదాపు 6,800 నమూనాలు నమోదు చేశారని, ఈనెల 29వ తేదీలోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

**● 50వేల నుంచి 6వేల పరీక్షలకు..**

జిల్లాలో ఏడాదికి దాదాపుగా 50 వేలకు పైగా భూసార పరీక్షలు ఉచితంగా జరిగేవి. అయితే గడిచిన నాలుగేళ్లలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలు లేవు. రైతులు స్వయం గా తీసుకొచ్చి పరీక్షలు చేయించుకోవడంతోపాటు పొలంబడి కార్యక్రమానికి సంబం ధించి మండల వ్యవసాయశాఖ అధికారులు తీసుకొచ్చే మట్టి నమూనాలకు మాత్రమే పరీక్షలు జరుగుతున్నాయి. ఒక మట్టి నమూనా పరీక్షకు రైతుల నుంచి రూ.30 వసూలు చేస్తున్నారు. నీటి పరీక్షలకు రూ.15 తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా...**

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభ మైంది. ఇప్పటికే బోర్ల కింద వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. అయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు మట్టి నమూ నాల సేకరణకు సంబంధించి ఎలాంటి లక్ష్యాలను కేటాయించలేదు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 1,25,000 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారు. ఈ ఏడాది సాగునీరు సరిపడా లేకున్నా దాదాపుగా 1,20,000 ఎకరాలకు పైగా పంటలు సాగు చేస్తారని వ్యవసాయాధికారుల అంచనా. ఈ క్రమంలో సకాలంలో భూసార పరీక్షలు చేసి ఫలితాలు అందజేయాలి. కానీ అమలు కావడం లేదు. దీంతో అన్నదా తలు ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడే ప్రమాదం ఉంది. ఈ ప్రభావం దిగుబడులపై పడుతోంది.

# ఐదో తేదీ వచ్చినా జీతాలు ఏవీ!?

ఉద్యోగులు, టీచర్లకు తప్పని ఎదురు చూపులు



జిల్లా ట్రెజరీ కార్యాలయం

**నెల్లూరు(హరనాథపురం), జూన్ 5 :** ఎన్నికల పుడైనా జగనన్న జీతాలు ఒకటవ తేదీన ఇస్తాడన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఎదురుచూపులు ఎదురుచూపులుగానే మిగిలాయి. జూన్ నెల లో ఒకటవ తేదీనే తమ బ్యాంకు ఖాతాల్లో వేతన సొమ్ము పడుతుందని ఎదురుచూసిన వారికి నిరాశే మిగిలింది. ఐదవ తేదీ వచ్చినా జీతాలు, పెన్షన్లు అందకపోవడంతో నిరాశ, నిస్పృహ నెలకొంది. జిల్లాలో 28వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఉన్నారు. వీరికి సుమారు రూ.204.97 కోట్లను జీతాలుగా చెల్లించాల్సి ఉంది. వీరందరూ ప్రతి నెలా ఒకటోతేదీన జీతం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. నెలంతా కష్టపడి పిల్లలకు పాఠాలు చెప్పి, జీతాల కోసం ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు ఇంత వరకు జీతాలు జమకాలేదు. ప్రతి నెలా ఒకటవ తేదీ అందాల్సిన జీతాలు 5వ తేదీ అయినా జమ చేయకపోవటం పట్ల వారు మండిపడుతున్నారు. చేసిన అప్పులకు ఈఎంఐలు చెల్లించేవారు, పిల్లల చదువులు, ఇతర ఫీజులకు, వైద్య ఇతర ఖర్చులకు ఖర్చు చేసే వారు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు.

**● పెన్షనర్ల పరిస్థితీ అంతే!**

జిల్లాలో 21వేల మంది పెన్షనర్లు ఉండగా, సుమారు రూ.100 కోట్లు పెన్షన్‌గా చెల్లించాల్సి ఉంది. వృద్ధాప్యంలో వైద్యం కోసం, మందుల కోసం వారు ఎక్కువగా ఖర్చు చేస్తుంటారు. మందుల షాపుల్లో అప్పులు పెట్టి మందులు తెచ్చుకొంటుంటారు. ఈ అప్పులు తీరిస్తేనే కొత్త మందులు ఇస్తారు. అయితే సకాలంలో పెన్షన్ రాకపోవటంతో పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.



**ఒకటినే జీతాలు ఇవ్వాలి**

జగన్ ప్రభుత్వంలో జీతాలు ఒకటవ తేదీన తీసుకోవటం మరిచి పోయాం. కనీసం పదవి నుంచి దిగిపోయేట పుడైనా ఒకటవ తేదీన జీతాలు ఇస్తా డని అనుకున్నాం. అదీ జరగలేదు. కొత్త ప్రభుత్వంలో నైనా ఒకటవ తేదీన ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి.

- నాటకం తిరుమలయ్య, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



**1వ తేదీనే ఇవ్వాలి!**

జగన్ ప్రభుత్వంలో ఏనాడు పెన్షనర్లకు 1వ తేదీన జీతాలు అందలేదు. జగన్ దిగిపోయేటప్పుడైనా పెన్షన్ చెల్లిస్తాడని అనుకున్నాం. అదీ జరగలేదు. పెన్షనర్లకు ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్ ఇవ్వాలి.

- ఐ. లక్ష్మీనారాయణ, ఏపీ గవర్నమెంటు రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# హర.. హరా...!

జొన్నవాడలో వైభవంగా రథోత్సవం



భక్తుల నడుమ ముందుకు సాగుతున్న రథం



రథంపై కొలువుదీరిన స్వామి,అమ్మవార్లు

**బుచ్చిరెడ్డిపాళెం, జూన్ 5 :** 'హర.. హర' అంటూ భక్తుల హర నామ స్మరణలతో జొన్నవాడలో శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి రథోత్సవం బుధవారం వేడుకగా జరిగింది. ఇక్కడ జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా వేదమంత్రాలు, మంగళమేళాలు, భక్తుల హరనామ స్మరణల నడుమ రథంపై ఆశీనులైన గంగా, కామాక్షితాయి సమేత మల్లికార్జున స్వామివార్లు భక్తులను కటాక్షిస్తూ ముందుకు కదిలారు. ముందుగా పురవీధుల్లో రోడ్లను నీళ్ళు చల్లి చల్లబరిచారు. స్థానిక భక్తులు ముందుగా రథం తిరిగే వీధుల్లో రంగవల్లులతో తీర్చిదిద్దారు. టెంకాయలు, గుమ్మడికాయలు కొట్టి ఉప్పు, మిరియాలు సమర్పించి హారతులుపట్టి మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు దాతల సహకారంతో మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లు, శీతలపానీయాలు పంపిణీ చేశారు. ఆలయ నిత్యాన్నదాన సదనం, టీటీడీ సత్రం ఆవరణ, పలు బ్రాహ్మణ కుటుంబాలు ఆ సామాజిక వర్గాల భక్తులకు ఉచిత భోజనాలు అందించారు.

**● పెనుబల్లిలో ఊరేగిన స్వామి,అమ్మవారు**

రథోత్సవం అనంతరం రాత్రి స్వామిఅమ్మవార్లను గజ, సింహ వాహనోత్సవాలతో పెనుబల్లి గ్రామస్థులు తమ తీసుకెళ్ళారు. గురువారం ఉదయం ఆ గ్రామం నుంచి ఆడపడుచు లాంఛనాలతో తిరిగి జొన్నవాడ ఆలయానికి చేరుకుంటారని ఈఓ వి.గిరికృష్ణ తెలిపారు. కాగా, గురువారం ఆచార సంప్రదాయాలతో గంగా కామాక్షితాయి సమేత మల్లికార్జునస్వామివారి కల్యాణం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సాయం

- శ్రీవారి ట్రస్ట్ ద్వారా జిల్లాకు 262 ఆలయాల మంజూరు
- వివిధ దశల్లో పనులు
- ఇంకా ప్రారంభంకాని 107 దేవాలయాలు



నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయం

**నెల్లూరు (సాంస్కృతికం), జూన్ 5 :** జిల్లాలో ఆలయాలు లేని చోట నూతనంగా ఆలయాల నిర్మాణానికి రాష్ట్ర దేవదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ పథకం కింద రూ.10 లక్షలు అందజేస్తారు. అయితే ఈ పథకం కింద హరిజన, గిరిజన కాలనీలు, బీసీ కాలనీలు, మత్స్యకార కాలనీల్లో మాత్రమే ఆలయాలు నిర్మించాల్సి ఉంటుంది. స్థానికుల స్థల దాతను సమకూర్చుకుని, రూ.100 స్టాంపు కాగితంపై సమ్మతి పత్రం సిద్ధం చేసుకోవాలి. ఆలయ నిర్మాణానికి పంచాయతీ అధికారి నుంచిగానీ, రెవెన్యూ అధికారి నుంచిగానీ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. ఆలయ నిర్మాణానికి కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. శ్రీవారి ట్రస్ట్ ద్వారా రామాలయం, వేంకటేశ్వరాలయం, శివాలయం, గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తారు. పూర్తి వివరాలతో దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ ద్వారా రాష్ట్ర శాఖకు వినతిపత్రాన్ని సమర్పించుకుంటే ఆర్థిక సహాయం మంజూరవుతుంది. కాగా, ఈ పథకం కింద జిల్లాకు శ్రీవారి ట్రస్ట్ ద్వారా నాలుగు విడతల్లో 262 ఆలయాలు గత సంవత్సరాల్లో మంజూరై ఉన్నాయి. తొలి విడతలో 57 ఆలయాలు మంజూరుకాగా 42 ఆలయాలు నిర్మాణంలో ఉన్నాయి. 2వ విడతలో 47 మంజూరుకాగా 27 ఆలయాలు నిర్మాణ దశలో ఉన్నాయి. 3వ విడతలో 99 మంజూరుకాగా 62 ఆలయాలు, 4వ విడతలో 59 ఆలయాలు మంజూరుకాగా 24 ఆలయాలు వివిధ దశల్లో నిర్మాణం జరుగుతున్నాయి. మిగిలిన 107 ఆలయాల నిర్మాణం ముహూర్తాలు లేకపోవడం, ఎన్నికల కోడ్ కారణంగా ప్రారంభం కాలేదు.

## నుడా ఛైర్మన్ రాజీనామా

**నెల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) :** నుడా ఛైర్మన్ పదవికి ముక్కాల ద్వారకానాథ్ బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపారు. వెంటనే రాజీనామాను ఆమోదించాలని ఆ లేఖలో కోరారు. ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవుల్లోని నాయకులు రాజీనామా చేస్తున్నారు. ఈ క్రమంలోనే ముక్కాల కూడా రాజీనామా చేశారు. కాగా, ద్వారకా దాదాపు రెండున్నరేళ్లు నుడా ఛైర్మన్‌గా పనిచేశారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా!

- నగర ఎమ్మెల్యే పొంగూరు నారాయణ



సంక్షేమ నిధి నుంచి కార్యకర్తకు చెక్కు అందజేస్తున్న నారాయణ

**నెల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) :** నెల్లూరు నగరంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని టీడీపీ సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ పేర్కొన్నారు. తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం రాత్రి నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో సంక్షేమ నిధి నుంచి పలువురు కార్యకర్తలకు చెక్కులను అందజేశారు. 42వ డివిజన్‌కు చెందిన అలీ అనే కార్యకర్తకు రూ.5 లక్షలు, ఖాదర్ బాషాకు రూ.10 లక్షలు, కాలేషా అనే కార్యకర్తకు రూ.5 లక్షలు, ఇటీవల మరణించిన మదన్ అనే కార్యకర్త కుటుంబా నికి రూ.50 వేల చెక్కును నారాయణ కుటుంబ సభ్యులు అందించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం రూ.10 కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. దాదాపు 4 వేల మంది కార్యకర్తలు ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. తనను గెలిపిస్తే నగరం అభివృద్ధి చెందుతుందని ప్రజలు నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని నారాయణ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, శరణి మాట్లాడారు.

## చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

| | కిలో |
|---|---|
| బాయిలర్ లైవ్ | 156 |
| లేయర్ లైవ్ | 120 |
| స్కిన్ చికెన్ | 274 |
| స్కిన్‌లెస్ | 304 |
| లేయర్ | 204 |

## బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

| | |
|---|---|
| ఒక గ్రాము ధర | రూ.6845 |
| వెండి కిలో ధర | రూ. 91,000 |
| వెండి ఒక గ్రాము | రూ. 93.00 |

## గురుకులంలో సీట్ల భర్తీకి దరఖాస్తులు

**వెంకటాచలం, జూన్ 5:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మజ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయాల్లోని ఇంగ్లీషు మీడియంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం దర ఖాస్తు చేసుకోవాలని గురుకుల విద్యాలయాల జిల్లా కన్వీనర్ దమ్ము కొండల రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలురకు దొరవారిసత్రం, కోట బాలుర పాఠశాలల్లో, బాలికలకు గొలగమూడి, గూడూరు, నార్తఆములూరు పాఠశాల్లో ఖాళీగా ఉన్న 6,7,8,9వ తరగతిలో వివిధ కేటగిరిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈనెల 15వ తేదీలోపు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తివివరాలకు 9000866912 ( గొలగమూడి ), 944039 3837 (నార్తఆములూరు), 7601005960 (గూడూరు), 9866559643 (కోట), 9866559644 (దొరవారిసత్రం) ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# ముగిసిన రంగడి వసంతోత్సవాలు



**నెల్లూరు (సాంస్కృతికం), జూన్ 5 :** నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో వసంతోత్సవాలు బుధవారం రాత్రి ముగిశాయి. చివరి రోజు సాయం త్రం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామికి నవకలశ స్నపన తిరుమంజన సేవ జరిగింది. విశేష అలంకారం, పూజలు జరిగాయి. దివ్యనాలాయిర ఘోష్టి, హారతులు, అర్చనలు జరిగాయి. అనంతరం ప్రాకారోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ ఉత్సవాలను ఆలయ ఛైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తలు, ఉభయకర్తలు, ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.



# 30 ఏళ్లు పైబడిన వారికి కేన్సర్ స్ర్కీనింగ్

- రొమ్ము, నోటి, గర్భాశయ కేన్సర్‌తో అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వసుంధరాదేవి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధరాదేవి

**నెల్లూరు(వైద్యం):** ప్రభుత్వం 30 ఏళ్ల పైడిన మహిళలకు కేన్సర్ వ్యాధికి సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధరాదేవి తెలియచేశారు. బుధవారం ఆ కళాశాలలో కేన్సర్ స్కీనింగ్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ త్వరలో కేన్సర్ స్ర్కీనింగ్ కార్యక్రమం జీజీహెచ్‌లో జరుగుతుందని దీనిని సద్వినియోగం చుసుకోవాలని పిలుపునిచ్చారు. రొమ్ము, నోటి, గర్భాశయ కేన్సర్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకుంటే కేన్సర్ ఉందని తేలితే వెంటనే చికిత్సలు చేయించుకునే అవ కాశం ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం శుక్రవారం వరకు జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలీ, ఎన్‌సీడీ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ సుధీర్‌కుమార్, డెంటల్ సర్జన్లు, గర్భకోశవ్యాధి నిపుణులు పాల్గొన్నారు.


## సోమశిల నీటిమట్టం

**అనంతసాగరం:** సోమశిల డ్యాం పూర్తి స్థాయి నీటిసామర్థ్యం 77.988 టీఎంసీలు. బుధవారానికి 7.320 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు వివరించారు.



# వారి మాటలు నమ్మి మునిగిపోయాం!

- కుమిలిపోతున్న బెట్టింగ్‌రాయుళ్లు
- సజ్జల ప్రకటనతో మూడింతల పందెం
- ఫలితాలు తారుమారుతో నష్టపోయామంటూ ఆవేదన
- ఇప్పటికీ ఇళ్లకు చేరుకోని పలువురు పందెంరాయుళ్లు



**నెల్లూరు (క్రైం), జూన్ 5 :** ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములు, మెజారిటీలపై బెట్టింగ్ కాసిన ఎంతోమంది భారీగా నష్టపోయినట్లు సమచారం. పోలింగ్ ప్రక్రియ పూర్తయి తర్వాత జిల్లాలో టీడీపీ అభ్యర్థులు నారాయణ, వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి మెజారిటీలపై, సర్వేపల్లి, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపోటములపై పందెపురాయుళ్ల భారీగా బెట్టింగ్ కాశారు. అలాగే రాష్ట్రంలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి, పిఠాపురం, కుప్పం, మంగళగిరి, పులివెందుల నియోజక వర్గాల్లో మెజారిటీలపై, జనసేన పోటీ చేసే 21 స్థానాల్లో ఎన్ని గెలుస్తుంది, బీజేపీ గెలిచే స్థానాలెన్ని?, రాయలసీమ జిల్లాల్లో వైసీపీకి వచ్చే సీట్లు ఇలా అనేక అంశాలపై బెట్టింగ్‌లు సాగాయి.

**● సజ్జల మాటలతో రెట్టింపు**

పోలింగ్‌కు ముందు, పూర్తయిన తర్వాత బెట్టింగ్ రాయుళ్ళు రూ.2 లక్షలకు, రూ2 లక్షలు ఇచ్చేలా పందెం వేసుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ వచ్చాక ఈ ఫలితాలు గందరగోళంగా చెబుతున్నారు మనకెందుకులే అని పెద్దగా ఎవరూ బెట్టింగ్‌ల జోలికి వెళ్లలేదు. అయితే పోలింగ్‌కు రెండు రోజుల ముందు మాజీ ముఖ్యమంత్రి గెలిచేది మనమేనంటూ ప్రకటన ఓ వైపు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి గెలుపు మనదే 4న సంబరాలకు సిద్ధం చేసుకోండి అంటూ చేసిన ప్రకటనతో బెట్టింగ్‌ల స్వరూపం మారిపోయింది. అప్పటివరకు స్ట్రైట్‌గా ఉన్న బెట్టింగ్ లు ఒక్కసారిగా రెం డింతలు, మూడింతలకు వెళ్లిపోయాయి. ప్రధానంగా వైసీపీ గెలుపుపై రూ.1లక్షకు రూ.3 లక్షలు, మూడు రెట్ల మేరా ఇస్తాము బెట్టింగ్‌లు కాసే వారే లేరా అంటూ పలువురు సవాళ్ల విసరడంతో మళ్లీ బెట్టింగ్‌లు ఊపందుకున్నాయి. కౌంటింగ్‌కు రెండు రోజుల ముందు జరిగిన బెట్టింగ్‌లలో సామా న్యులే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**● కుటుంబ సభ్యులకు తెలియకుండా..**

గెలుపుపై వైసీపీ అగ్రనేతల మాటలు నమ్మి ఎంతో మంది సామాన్యులు ఇళ్లలో దాచుకున్న నగదు, నగలు కుదువ పెట్టి, వడ్డీకి అప్పు తెచ్చి, ఇంటి పత్రాలపై అప్పు ఇలా ఎంతోమంది బెట్టింగ్‌కు దిగారు. కౌంటింగ్ రోజు లాడ్జీలలో గదులు అద్దెకు తీసుకుని టీవీ లలో ఫలితాలు చూస్తూ అబ్బా పూర్తిగా మునిగిపోయాము అనుకుంటూ కన్నీరు మున్నీరై నట్లు తెలుస్తోంది. అయితే బెట్టింగ్‌లు కాసిన సామాన్య ప్రజల్లో చాలా మంది ఫోన్లు స్విచ్ ఆఫ్‌చేసి ఇప్పటివరకు ఇళ్లకు కూడా వెళ్లనట్లు సమాచారం.

# కూటమి శ్రేణుల సంబరాలు

**ఆత్మకూరు, జూన్ 5:** నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారా యణరెడ్డి విజయం సాధించడంతో స్థానిక బీఎస్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఒకరిపై ఒక రు రంగులు చల్లుకుని చిందులు వేశారు. సీఎం చంద్రబాబునాయుడు, ఆనం రామనారాయణరెడ్డి జయహో అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీ పీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల చంద్రారెడ్డి, పల్లవోలు జయా కర్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజ యభాస్కర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇందూరు వెంకటరమణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దావాపెంచలరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చంద్రా వెంకసుబ్బానాయుడుతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**సీతారామపురం:** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని ఫలితాలు రావడంతో టీడీపీ మండల శ్రేణులు మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్, బసినేనిపల్లి గ్రామాల్లో రంగులు పూసుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొ న్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వ ర్లు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు మాట్లాడారు. చంద్రబాబు నా యకత్వంలో మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు అర్హులైన అంద రికీ అందుతాయన్నారు. కాకర్ల సురేష్‌కు ఘన విజయం అందించిన మండల తెలుగుదేశం, జనసేన కార్యకర్తలకు పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుం దన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ భోగినేని కాశిరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి జాషువా, వెంకటేశ్వర్లు, ఇబ్రాయిల్, చెన్నకేశవులు, తూరక వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ కొడవటికంటి కిరణ్, నాగేశ్వరావు మాలకొండయ్య, మనోజ్, గౌస్, జయరాములు పాల్గొన్నారు.


సీతారామపురంలో సంబరాలు చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

### రాక్షస పాలనకు చరమగీతం

**ఉదయగిరి రూరల్:** రాష్ట్రంలో రాక్షసపాలను సాగిస్తున్న వైసీపీ ప్రభు త్వాన్ని ప్రజలు అంతమొందించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక కావలి మార్గంలోని ఎస్టీ కాలనీలో టీడీపీ నాయకులు నిర్వహించిన సంబరాల్లో పా ల్గొని ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి లేకపోవడంతో ప్రజల కడుపుమండి వైసీపీ ప్రభుత్వ ని యంత పాలనకు చరమగీతం పాడారన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూట మి సు నామీ సృష్టించిందన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మె ల్యే కాకర్ల సురేష్‌ల ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించడం, నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, మాజీ ఎంపీ పీ శ్రీకుర్తి రవీంద్రబాబు, నరసింహులు, నల్లిపోగు రాజా పాల్గొన్నారు.

**అనంతసాగరం:** మండలకేంద్రంతో పాటు సోమశిల గ్రామాల్లో నాయ కులు, కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చి అభిమానం చాటుకొన్నారు. కార్యక్రమంలో మెట్టుకూరు కృష్ణారెడ్డి, రాపూరు సుబ్బారెడ్డి, మాకిరెడ్డి జనార్ధనరెడ్డి, రాపూరు సుజాతమ్మ, మెట్టు కూరు మనోజ్‌రెడ్డి, శాఖమూరి సుబ్బారావు, ఖాసింబాష, వేగు పెంచలయ్య, గువ్వల పెంచలయ్య పాల్గొన్నారు.


ఉదయగిరిలో కేక్ కట్ చేస్తున్న చెంచలబాబు, నాయకులు


అనంతసాగరంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నేతలు

## కాకర్లకు అభినందనల వెల్లువ

**జలదంకి, జూన్ 5 :** ఉదయగిరి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాకర్ల సురేష్‌ను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి బుధవారం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. వింజమూరులోని కాకర్ల ట్రస్ట్ కార్యాలయంలో కలిసిన వంటేరును కాకర్ల ఆప్యాయంగా పలకరించి తన విజయానికి దోహదపడడం ఆనందంగా ఉందన్నారు.

● **కలిగిరి:** వింజమూరు పంచాయతీ పరిధి బొమ్మరాజుచెరువు వద్ద గల టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను బుధవారం టీడీపీ కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో మండల నాయకులు, కార్యకర్తలు కలసి శుభా కాంక్షలు తెలిపారు. కలిగిరి మండలాన్ని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నిలపాలని కోరారు. కాకర్ల మాట్లాడుతూ మెట్టప్రాంతమైన ఉదయగిరికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కలిగిరి మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జం కృష్ణారెడ్డి, కట్టా వెంకటేశ్వర్లు, కర్నాటి ప్రభాకర్, పొన్నగంటి శ్రీనివాసులు, కొప్పోలు కొండలరావు పాల్గొన్నారు.

● **కాకర్ల విజయంతో సంబరాలు**

**కొండాపురం:** ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ విజయం సాధించడంతో మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో బుధ వారం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ప్రతి గ్రామంలోనూ బాణసంచా కాల్చి ర్యాలీలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కాకర్ల సురేష్‌కు మండల పార్టీ తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


జలదంకి : కాకర్లకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వంటేరు

అలాగే మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు వింజమూరులోని కాకర్ల సురేష్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి అభినందనలు తెలిపారు.


కలిగిరి : కాకర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న కృష్ణారెడ్డి తదితరులు


కొండాపురం : భీమవరప్పాడులో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

### పర్యావరణాన్ని కాపాడుకుందాం


ఉదయగిరిలో మొక్క నాటుతున్న సర్పంచి, అటవీ శాఖ అధికారులు

**ఉదయగిరి రూరల్, జూన్ 5:** ప్రతిఒక్కరూ పర్యావ రణాన్ని కాపాడుకుంటూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని కృష్ణంపల్లి ఎఫ్ఎస్ఓ షేక్ మునీ ర్ తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉదయగిరి అటవీశాఖ రేంజ్ అధికారి తుమ్మ ల ఉమామహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు వెంగళరావునగ ర్ సచివాలయం, జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో మొ క్కలు నాటారు. అలాగే ప్రకృతికి హాని కలిగించే ప్లాస్టి క్ వ్యర్థాలను తొలగించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ మొంద్రు తిరుపతి, ఎఫ్‌బీవోలు షే క్ కరీముల్లా, షేక్ అఫ్జల్, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థుల ఎంపిక

**దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 5:** స్థానిక ఆదర్శపాఠశాల విద్యార్థినులు మధుప్రియ, లక్ష్మీపూజిత, షేక్ ఆఫ్రిన్ నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సైమన్‌రావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. జన వరి 3న నిర్వహించిన పరీక్షలో వారు ప్రతిభ చూపి ఉప కార వేతనానికి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యా ర్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏడాదికి రూ.12వేలు చొప్పున నాలుగేళ్లు ప్రభుత్వం అంద జేస్తుంద న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

### కాకర్లదే అత్యధిక మెజార్టీ..

**ఉదయగిరి రూరల్, జూన్ 5:** నియోజకవర్గ ఎన్నికల చరిత్రలో రాజకీయ అనుభవం లేని కాకర్ల సురేష్ విజయం సాధించడంతో పాటు టీడీపీ అభ్యర్థులుగా విజయం సాధించిన వారిలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా కాకర్ల చరిత్రలో నిలిచాడు. 1952లో నందిపాడు కేంద్రంగా ఉదయగిరి నియోజకవర్గం ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 17 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 1989లో టీడీపీ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి పోటీ చేసి ఓటమి చెందారు. 1999లో టీడీపీ అభ్యర్థిగా కంభం విజయరామిరెడ్డి పోటీ చేసి 4,770 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో బొల్లినేని వెంకటరామారావు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి 3,622 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2024 కాకర్ల సురేష్ 9,621 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పటివరకు పోటీ చేసిన టీడీపీ అభ్యర్థుల్లో కాకర్లదే అత్యధిక మెజార్టీ కావడం విశేషం.

#### కాకర్ల సురేష్‌కు అభినందనల వెల్లువ

**వింజమూరు:** నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ బుధవారం స్థానిక పార్టీ కార్యాలయానికి రావడంతో అభిమానులు అభినందనలతో ఆనందం వ్యక్తం చేశారు. శాలు వాలు, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు చూపించిన ఆధార అభిమానాలను ఎల్లవేళలా కాపాడుకుంటానని తెలిపారు. నియోజవర్గానికి అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన శక్తిమేర కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మహి ళలు చూపించిన ఆదరాభిమానాలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కాకర్లను సన్మానించారు.

### రోడ్ల మధ్యలో గుంతలతో రాకపోకలకు అవస్థలు

**ఉదయగిరి రూరల్, జూన్ 5:** పట్టణంలోని నాగులబావి వీధి, సచి వాలయం-3 సమీపంలోని ప్రధాన రహదారుల మధ్యలో ఏర్పడిన గుం తలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది లు కలిగిస్తున్నాయి. దశాబ్దాల క్రితం వేసిన సిమెంట్‌రోడ్లు పూర్తిగా దెబ్బ తిని కంకరరాళ్లు తేలి ప్రమాదకరంగా ఉన్నాయి. దీనికితోడు ఇటీవల కురి సిన భారీ వర్షాలకు రోడ్డుపైన ఉన్న మట్టి మొత్తం కొట్టుకుపోయింది. రాత్రి సమయాల్లో గుంతలు కనిపిం చక ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మ తులు చేపట్టాలని కోరుతున్నారు.


నాగులబావివీధిలో సిమెంట్‌రోడ్డుపై ఏర్పడ్డ పెద్ద గుంత

## ఉరుములు, మెరుపులతో వర్షం


వలేటివారిపాలెంలో కురుస్తున్న వర్షం

**బిట్రగుంట, జూన్ 5:** బోగోలు మండలంలో బుధవారం సాయంత్రం ఉ రుములు మెరుపులతో మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రం గా ఎండ కాసి, ఒక్కసారి వాతావరణం చల్లబడి వర్షం కురిసింది.బోగోలు పంచాయతీ కార్యాలయం వద్ద ఈదురు గాలులకు చెట్లకొమ్మలు విరిగి వి ద్యుత్ తీగలపై పడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన లైన్‌మన్ రమేష్, స్థానిక వర్కర్ రబ్బాని సంఘటనా స్థలానికి చేరుకుని కొమ్మలు తొలగించి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

**వలేటివారిపాలెం :** వలేటివారిపాలెంలో బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షం కురిసింది. చిరుజల్లులకే బస్టాండు సెంటరంతా చిత్తడి చిత్తడిగా మారింది. వాతావరణం చల్లబడడంతో జనం ఉపశమనం పొందారు. ఎండు ముఖం పట్టిన పశుగ్రాసం కురిసిన వర్షంతో జీవం పోసు కుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**అల్లూరు :** మండలంలో బుధవారం కురిసిన వర్షంతో ప్రజలకు ఉపశ మనం లభించింది. ఎండ వేడిని తట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్న క్రమంలో ఈ వర్షం ఒకింత ఊరటనిచ్చింది. మూగజీవాలకు సైతం ఈ వర్షం మేలుచేసేలా వాతావరణాన్ని చల్లబరచింది. అయితే వేసవిలో ఉప్పు ఉత్పత్తి చేసే రైతులకు మాత్రం ఈ వర్షం నష్టం చేకూర్చేలా ఉంది. బుధవారం ఈదురుగాలులకుతోడు వర్షం కురవడంతో ఉప్పు రైతులు ఆందోళన చెందారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

**కావలిటౌన్, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని కా వలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఈ సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సే వాధికార సంస్థ ఆధ్వర్యంలో ముసునూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ ఆవరణలో సీడీపీవో సౌజన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మొ క్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షకు ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షిం చాలన్నారు. మొక్కలు నాటి వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తా మని అంగన్‌వాడీలతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఈ సాయిప్రసాద్, లోక్ అదాలత్ సభ్యుడు మాలకొండా రెడ్డి, ఏడీపీవో శారద తదితరులు పాల్గొన్నారు.

● **పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ**

పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో బు ధవారం ఫైర్ ఆఫీస్ ఎదురుగానున్న పెన్షనర్ల సంఘం కార్యాలయంలో సం ఘం అధ్యక్షుడు ఆకుల రమణయ్య అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ దినోత్స వం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ పెన్షనర్లు ఇలాంటి సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయన్నారు. కార్యక్ర మంలో సంఘం బాధ్యులు రవికుమార్, వెంకయ్య, ఆదిశేషులు, గూడల శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.



కావలి : మాట్లాడుతున్న న్యాయాధికారి సుధాకర్


బిట్రగుంట : మొక్క నాటి నీరు పోస్తున్న ఎఫ్ఆర్వో ఉమామహేశ్వరరెడ్డి

**బిట్రగుంట :** ప్రతి ఒక్కరూ మొక్క నాటడం ద్వారా పర్యావరణాన్ని కా పాడుకుందామని కావలి ఎఫ్ఆర్వో ఉమామహేశ్వరరెడ్డి అన్నారు. బోగోలు మండలం ముంగమూరు జాతీయ రహదారి పక్కన ఉన్న అటవీశాఖ నగర వనంలో బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటా రు. బిట్రగుంట బీట్ ఆఫీసర్ కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంచి ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ఆర్.సుమన్, దగదర్తి బీట్ ఆఫీసర్ రమణయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామగ్రామాన ఎమ్మెల్యే నాగేశ్వరావుకు ఘనసన్మానం

**వలేటివారిపాలెం, జూన్ 5:** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు స్వగ్రామమైన బడేవారిపాలెంలో పలువురు టీడీపీ సీనియర్ నాయ కులు బుధవారం ఆయన్ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సం దర్భంగా శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీని యర్ నాయకులు మాదాల మాల్యాద్రి మాట్లాడుతూ కందుకూరులో 20 ఏళ్ల తరువాత టీడీపీకి పూర్వ వైభవం తీసుకరావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పువ్వాడి రమేష్, మాదాల నర్సింగరావు, పువ్వాడి నర్సింగరావు, వలేటి రవి, చుండూరి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

**లింగసముద్రం :** ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు గెలుపొందడంతో లింగసముద్రం గ్రామ టీడీపీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. బుధవారం ఉదయం 10 గం టల సమయంలో గాలంకి ప్రసాద్, అంబేడ్కర్‌నగర్, లింగసముద్రం, తిమ్మా రెడ్డిపాలెం గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు లింగస ముద్రంలోని తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద కోటయ్యస్వామికి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏ చినసత్యం, నీలం బ్రహ్మారెడ్డి, పొలిమేర చిన నాగిరెడ్డి, సీహెచ్ బ్రహ్మయ్య, పులి వెంకటేశ్వర్లు, అడపా కృష్ణా, రంగయ్య పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

● **టీడీపీకి పట్టం కట్టిన గ్రామాలు**

మండలంలో ఇంటూరి నాగేశ్వరరావుకు గతంలో ఎన్నడూ లేనంతగా 2891 ఓట్ల మెజారిటీ వచ్చింది. చినపవనిలో 1064, వీఆర్ కోటలో 905, లిం గసముద్రంలో 578, పెదపవని 446, అంగిరేకులపాడులో 261, పెంట్రాలలో 134 ఓట్ల మెజారిటీ టీడీపీ వచ్చింది.

**కందుకూరు :** కందుకూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరా వుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం ఉదయం నుంచే ఆయ న స్వగ్రామమైన బడేవారిపాలెంలో నివాసం వద్దకు పార్టీ నాయకులు, కా ర్యకర్తలు పెద్దఎత్తున చేరుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తె లిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత కందుకూరులోని పార్టీ కార్యాలయంలోనూ అభినందనల కార్యక్రమాలకు క్యూ కట్టారు. బుధ వారం రాత్రి ఆయన స్వగ్రామమైన బడేవారిపాలెంలో గ్రామస్థులు విజయో త్సవ ర్యాలీ, విందు ఏర్పాటు చేశారు. మరోపక్క బుధవారం కూడా కంద కూరులో టీడీపీ ఘనవిజయాన్ని ఆస్వాదిస్తూ ఆపార్టీ నాయకులు, కార్యక ర్తలు వేడుకలు జరుపుకున్నారు. ఆలయాల్లో కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. కేకులు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.


కందుకూరు : ఓగూరులో ఇంటూరి నాగేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావులను గుర్రాలపై ఊరేగిస్తున్న గ్రామస్థులు

● **గుర్రంపై ఊరేగింపు**

ఒంగోలు డెయిరీ మాజీ ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయ న స్వగ్రామమైన ఓగూరులో ఇంటూరి నాగేశ్వరరావును గుర్రంపై ఊరేగించి ఘనస్వాగతం పలికారు. మంగళవారం రాత్రి పొద్దుపోయాక ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావులను చెరో గుర్రంపై ఎక్కించి పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ డప్పులతో స్వాగతం పలికారు.

### ఏడుగురు పందెరాయుళ్ల అరెస్టు

● రూ.58,760 నగదు, 3 కోళ్ల స్వాధీనం


అరెస్టు అయిన పందెరాయుళ్లతో పోలీసులు

**వలేటివారిపాలెం :** మండలంలోని కూనిపాలెం గ్రామ శివారులోని పొలాల్లో బుధవారం కోడిపందెం శిబిరంపై ఎస్ఐ బాలమహేంద్రనాయక్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు ఈ దాడిలో ఏడుగురు పందెం రాయుళ్లను అదు పులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ. 58,760 నగదు, మూ డు కోళ్లు స్వాధీనం చేసుకున్నారు అదుపులోకి తీసుకు న్న పందెం రాయుళ్లను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### టీడీపీ విజయంతో మొక్కు చెల్లింపు

**బిట్రగుంట, (దగదర్తి):** టీడీపీ విజయంతో బుధవా రం దగదర్తి మండలం పాతూరులోని పోలేరమ్మకు మండ ల టీడీపీ యువనేత మాలేపాటి భానుచందర్ 101 కొబ్బర కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ గెలుపొందాలని, చంద్రబా బు సీఎం కావాలని కోరిక ఫలించినందుకు మొక్కు తీర్చు కున్నారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జలసిరి పథకా నికి సొంత నిధులతో ఆయన మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే నవీన్‌కుమార్, కంచర్ల కృష్ణ, వీ.గోపాల్, పీ.సూరిబాబు, వీ.కృష్ణ పాల్గొన్నారు.

### జాతీయ ఉపకార వేతనానికి ప్రణీత్ ఎంపిక



**కొండాపురం :** స్థానిక ఆదర్శ పా ఠశాల విద్యార్థి వీవీఎస్ ప్రణీత్ జా తీయ ఉపకార వేతనానికి ఎంపికైన ట్లు ప్రిన్సిపాల్ ఖాదర్‌బాషా బుధవా రం తెలిపారు.8వ తరగతి చదువు తున్న ప్రణీత్ ఇటీవల వెలువడిన ఫ లితాలలో 97 మార్కులు సాధించి ఉ పకారవేతనం పొందేందుకు అర్హత సాధించాడన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు ఏడాదికి రూ.12 వేల నగదు ఉపకారంగా అందు తుందన్నారు. ప్రణీత్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయు లు ప్రత్యేకంగా అభినందించారు.

### 697 పొగాకు బేళ్ల కొనుగోలు

**కలిగిరి :** స్థానిక పొగాకు వేలం కేంద్రానికి బుధవారం రైతులు మొత్తం 771పొగాకు బేళ్లను అమ్మకానికి తీసు కొచ్చారు. వేలంలో 17కంపెనీ ప్రతినిధులు పాల్గొని 697బే ళ్ల కొనుగోలు చేశారు. నోబిడ్-30, ఆర్ఆర్-3, సీఆర్-25, జం పింగ్‌లాట్స్-16 కారణాలతో 74బేళ్లు తిరస్కరణకు గుర య్యాయి. కిలో గరిష్ఠ ధర రూ.331, కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.290.50గా నమోదైనట్లు వేలం నిర్వహణా ధికారి మహేష్‌కుమార్ తెలిపారు.

### ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా : కావ్య


విలేకరులతో మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి తదితరులు

**కావలి, జూన్ 5 :** ప్రజలకు సేవచే యాలనే తలంపుతో నే రాజకీయాలలోకి వచ్చానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలి పారు. ముసునూరు లోని టీడీపీ కార్యాల యంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు ఎన్నో ఇబ్బందులు, బెదిరింపులు ఎదురైనా, ప్రజ లు తనను ఆదరించి గెలిపించారన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుని కావలి అభివృద్ధికి శ్రీకారం చుడతానన్నారు. తాను సంయమనం పాటించడం కావలిలో మె జార్టీ పెంచేందుకు ఉపయోగపడిందన్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసి కావలిలో శాం తిభద్రతలు కాపాడతానన్నారు. సమావేశంలో టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, మన్నవ రవిచంద్ర, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, పొట్లూరి శ్రీనివాసులు, జ్యోతిబాబూరావు తదితరులు పాల్గొన్నారు.

● **కోలాహలంగా ఎమ్మెల్యే నివాసం**

మంగళవారం అర్ధరాత్రి కావలిలోని తన ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని వాసం బుధవారం ఉదయం నుంచి అభిమానులతో కిక్కిరిసి పోయింది. ఆయనకు శుభాకాం క్షలు తెలిపేందుకు కావలి, ఉదయగిరి నియోజకవర్గాల నుంచి అభిమానులు తరలివచ్చారు. అలాగే పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు కూడా ఎమ్మెల్యేను కలిసి బొకేలు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కావ్య నివాసం అభిమానులు, అధికారులతో కోలా హలంగా మారింది.

### శాంతిభద్రతలు, అభివృద్ధి పైనే దృష్టి పెడతాం : ఇంటూరి

**కందుకూరు, జూన్ 5:** రానున్న టీడీపీ పాలనలో కందుకూరు నియోజకవర్గంలో కక్షలు, వేధింపులకు తావు ఉండబోదని, శాంతిభద్రతలను కాపాడటం, అభివృద్ధిపైనే దృష్టిపెట్టి పనిచేస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించారు. బుధవారం రాత్రి స్థానిక టీడీపీ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మ కం ఉంచి, భారీ మెజారిటీ అందించిన కందుకూరు పట్ట ణ ప్రజలకు శాంతిభద్రతలు సవ్యంగా అందేలా చూ స్తామన్నారు. ప్రజలకు ఆకాంక్షలకు అనుగుణంగా అభి వృద్ధికోసం పనిచేస్తామన్నారు. సమావేశంలో పార్టీ నా యకులు చల్లా శ్రీనివాసరావు, దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, జి.మోషే, రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


లోకేష్‌ను ఆలింగనం చేసుకున్న ఇంటూరి

● **లోకేష్‌ను కలిసిన ఇంటూరి**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మంగళగిరి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్‌కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలి పారు. ఆయన వెంట పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య తదితరు లున్నారు.

### మహీధర్‌రెడ్డి ఏంచేశాడో దేవుడికే తెలియాలి : బుర్రా మధు

**కందుకూరు :** తాజా మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి ఈ ఎన్నికల్లో పార్టీ వి జయంకోసం కృషి చేశాడో... చేయలేదో ? ఆయన అంతరాత్మకు, దేవుడికే తెలియాలని ఆపా ర్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన కందు కూరులో విలేకరులతో మాట్లాడారు. ఆయన పార్టీకి చేయలేదని మావాళ్లు చెబుతున్నారు.. అ యితే ఆయన చేశాడో, చేయలేదో నావద్ద ఏ ఆధారాలు లేనందున ఇక ఆ దేవుడికే తెలియా లన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభంజనంలో తాను కూడా ఓడిపోయినప్పటికీ 90వేల మంది ఓటర్లు నావెంట నిలిచారని తెలిపారు. వారి రుణం తీర్చుకుంటానన్నారు.


విడవలూరులో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు


కోవూరు: గుమ్మళ్లదిబ్బ కాలనీలో యువకుల సంబరాలు


వెంకటాచలం: కేక్ కట్ చేస్తున్న టీడీపీ మండలాధ్యక్షుడు రాజాయాదవ్, తదితరులు

# అంబరాన్నంటిన సంబరాలు

**కోవూరు, జూన్ 5 :** నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో బుధవారం మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల సంబరాలు ఆకాశన్నంటాయి. కోవూరు, పడుగుపాడు,పోతిరెడ్డిపాళెం, పాటూరు, మోడే గుంట, చెర్లోపాళెం, లేగుంటపాడు, ఇనమడుగు గ్రామాల్లో భారీ స్థాయిలో బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. పలుచోట్ల కేక్‌లు కట్ చేసి నినాదాలు చేశారు. స్థానిక గుమ్మళ్ళదిబ్బ కాలనీలో మాజీ ఎంపీపీ యాకసిరి వెంకటరమణమ్మ, నాయకులు తలపల శ్రీనివాసులు, మురారి బాబి నాయకత్వంలో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పోతిరెడ్డి గ్రామాల్లో యువకులు జయజయధ్వానాలతో నినాదాలు చేశారు.

**● రాక్షస పాలనకు చరమగీతం**

**విడవలూరు :** రాష్ట్రంలో ఐదేళ్ల పాటు కొనసాగిన రాక్షస పాలనకి ప్రజలు చరమగీతం పాడారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెము కుల కృష్ణచైతన్య తెలిపారు. టీడీపీ విజయంపై విడవ లూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, కృపాకర్‌రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, మాతూరు శ్రీనివా సులురెడ్డి, ఇమాంభాష, సమాధి శ్రీనివాసులు, తాటిపర్తి సుధాకర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**వీపీఆర్ దంపతుల అడుగుజాడల్లో పయనం**

**విడవలూరు:** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అడుగుజాడల్లో పయనించి మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని కోవూరు ఏఎంసీ మాజీ చైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, ఈస్టన్ చానల్ మాజీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి తెలిపారు. వేమిరెడ్డి దంపతులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, ఉచ్చూరు సుధీప్‌రెడ్డి సింహాద్రి అయ్యప్ప, బద్దెవోలు శ్రావణ్ కుమార్‌రెడ్డి, వేగూరు చంద్రారెడ్డి, బెజవాడ ప్రదీప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

**వెంకటాచలం:** సర్వేపల్లి ఎమ్మెల్యేగా సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా టీడీపీ నాయకులు బుధవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయంలో సాయంత్రం టీడీపీ, బీజేపీ మండలాధ్యక్షులు గుమ్మడి రాజాయాదవ్, కుంచి శ్రీనివాసులు యాదవ్‌లు కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్దఎత్తున బాణా సంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ కేక్‌ను పార్టీ మండలాధ్యక్షుడు రాజాయాదవ్ కట్ చేశారు. అనంతరం సోమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి అని పెద్దఎత్తున నినాదాలు చేశారు. కూటమి నేతలు, కార్యకర్తలు కలిసి ఒకరిపై ఒకరు రంగులు చెల్లుకుంటూ కేరింతలతో నృత్యాలు చేశారు. దీంతో టీడీపీ కార్యాలయంలో వద్ద సందడి వాతావరణం నెలకొంది.

**వీరాంజనేయస్వామికి 101 టెంకాయలు**

సర్వేపల్లి గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు వీరాంజనేయస్వామికి 101 టెంకాయాలు కొట్టి తమ మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌నాయుడు మాట్లాడారు. రాక్షస పాలనను ప్రజలు అంతమొందించి ప్రజాపాలనకు నాంది పలికారని, ప్రజాపాలనకు మద్దతుగా నిలిచిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ పాలనలో కాకాణి అవినీతి, అరాచకాలతో సర్వనాశనం చేసిన సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా గెలుపొందిన సోమిరెడ్డితో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గుమ్మినేని వాణిభవాని, కామాక్షి, రహీమ్, అక్బర్, నాగరాజు, శీనయ్య గౌడ్, రవి గౌడ్, శ్రీహరి, చెంచయ్య, రామిరెడ్డి, రాకేష్, గిరీష్, రెహమాన్ తదితరులున్నారు.

## సోమిరెడ్డికి నేతల అభినందనలు

**ఇందుకూరుపేట, జూన్ 5 :** మండల టీడీపీ ఉపాధ్యక్షుడు మున గాల రంగారావు ఆధ్వర్యంలో బుధ వారం నెల్లూరులోని సోమిరెడ్డి కార్యాలయంలో ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు పేడూరు రామచంద్రయ్య, ఉదయ్‌కుమార్, నరసయ్య, మల్లికార్జున్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి అభినందనలు తెలియచేస్తున్న టీడీపీ నాయకులు

● మండలంలోని కొమరిక గ్రామంలో బుధవారం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మున గోటి మనోహర్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి దంపతుల విజయంపై సంబరాలు నిర్వహించా రు. భారీ కేక్ కట్ చేసి బాణసంచాలతో కాల్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**అందరి కృషితోనే సోమిరెడ్డి విజయం**

**పొదలకూరు:** మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయం కోసం అహర్ని శలు శ్రమించిన మండల ప్రజలు, అలుపెరుగని పోరాటం చేసిన ఎన్డీఏ కార్యకర్తలు, నాయకులు, మహిళలది అని టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. కక్ష సాధింపులు పక్కన పెట్టి అభివృద్ధి - సంక్షేమం వైపు అడుగులు వేస్తామన్నారు.

**సోమిరెడ్డిని కలిసిన జనసైనికులు**

**మనుబోలు:** నియోజక వర్గంలో 16వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని బుధ వారం మనుబోలు జనసైని కులు బొకే ఇచ్చి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు పెనుబాక ప్రసాద్ ఆధ్వర్యంలో జనసైనికులు నెల్లూరులోని ఆయన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి తన గెలుపుకోసం కృషిచేసిన జనసైనికులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసైనికులు పెనుబాక పవన్, జాకీర్, ఖాదర్ వల్లీ, సురేష్, ఉదయ్, విష్ణు పాల్గొన్నారు.

● **కొడవలూరు :** అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని టీడీపీ మండల అధ్య క్షుడు కోటంరెడ్డి అమ రేంద్రారెడ్డి అన్నారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయంతో గుండాల మ్మపాళెంలోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రామస్థులు ఆయన్ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ విజయంతో రామరాజ్యం వచ్చేసిందన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పేదలకు అందించనున్నామని ఆయన తెలిపారు.

## వెంకన్నపాలెం సచివాలయం సందర్శన

**తోటపల్లిగూడూరు, జూన్ 5 :** వెంకన్నపాలెం సచివాలయాన్ని బుధవారం సర్వేపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సీతారామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వంగా శివరామిరెడ్డిని కలిసి పంచాయ తీలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి వసతులు పంచాయతీ పారిశుధ్యంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాటాడారు. సచివాలయ కార్యదర్శిని మర్యాదపూర్వ కంగా కలిసి గ్రామ పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. ఎస్సీ సెల్ నేతతో పాటు స్థానిక నాయకులు కాల్తిరెడ్డి శ్యామ్, దుంపల సునీల్ పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం అవసరం

**● యూనియన్ బ్యాంకు మేనేజర్ విహారి**


మొక్క నాటుతున్న యూనియన్ బ్యాంకు ప్రతినిధులు

**వెంకటాచలం, జూన్ 5:** వాయు కాలుష్యాన్ని నివా రించాలంటే మొక్కలు పెంపకం చాలా అవసరమని యూ నియన్ బ్యాంకు మేనేజర్ విహారి తెలిపారు. వెంకటాచ లంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలోని ఆర్‌సెటి సంస్థ ( యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ)లో టైలరింగ్ కోర్సు శిక్షణ పూర్తి చేసుకున్న మహి ళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భగా సంస్థ ఆవర ణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ సాహిల్ జైన్, సంస్థ డైరెక్టర్ ఎం.కాశయ్య, సిబ్బంది తిరుమల ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి

**పోర్టు సీఈవో జీజేరావు**

**ముత్తుకూరు, జూన్ 5:** అదాని కృష్ణపట్నం పోర్టులో పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పోర్టు సీఈవో జీజే రావు తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ బిల్డింగ్ నుంచి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్కు వరకు ఉద్యోగులు ర్యాలీ చేపట్టి పర్యావరణాన్ని కాపాడ తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆలయ అబ్దుల్ కలాం విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, నిరంతరం పర్యావరణాన్ని పరిరక్షించుకునేలా కృషి చేస్తుందన్నారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను చేపడతామన్నారు. రాబోవు రోజుల్లో పోర్టు పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రతిభ చూపిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోర్టు ఉద్యోగులు 500మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోర్టు అడ్మిన్‌హెడ్ గణేష్‌శర్మ, ఈహెచ్ఎస్ హెడ్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్, మృత్యుంజయరాం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి

**కొడవలూరు జూన్ 5:** పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఒవెల్ స్కూల్ హెచ్ఎం వీ వంశీ కృష్ణ అన్నారు. మం డలంలోని నార్తు రాజుపాలెంలో బుధవా రం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**తోటపల్లిగూడూరు:** పర్యావరణాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విశ్రాంత ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఎన్‌వీఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నరుకూరు సచివాలయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. మొక్కలు నాటడం, అడవులను పెంచడం, సేంద్రియ వ్యవసాయం చేయాలన్నారు. పర్యావరణంపై పిల్లలకు అవగాహన కలుగజేయాలని, పర్యా వరణరహిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం అటవీశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే అనేక రకాల జీవజాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. సర్పంచ్ అన్నం శారద, ఎంపీటీసీ కొణతం రఘుబాబు, మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, బీజేపీ సీనియర్ నాయకులు అన్నం శ్రీనివాసులు, అరేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీ, రూరల్
# కోవూరు, సర్వేపల్లి

## ఇది ప్రజల విజయం

**కక్ష సాధింపులుండవు : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి**

**నెల్లూరు, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) :** సోషల్ మీడియాలో తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా అనేక రకాల పోస్టింగులు పెట్టారని, అయితే ప్రజలు వారికి ఓటు ద్వారా సమాధానం చెప్పారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇది కోటంరెడ్డి విజయం కాదని, ప్రజల విజయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒకే నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రికార్డు ఇప్పటి వరకు నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలికి యానాదిరెడ్డికి ఉందని, ఆ జాబితాలో తాను చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు కోసం ఆదాల అడ్డదారులు తొక్కారని, తాను బలహీనతల గురించి మాట్లాడి ఉంటే ఆదాల తల ఎక్కడ పెట్టుకునేవారని కోటంరెడ్డి ప్రశ్నించారు. వైసీపీ నుంచి బయటకు వచ్చాక జగన్మోహన్‌రెడ్డితోనే పోరాటం చేశానని గుర్తు చేశారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేశారని చెప్పారు. తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కక్ష సాధింపు రాజకీయాలు ఉండవని స్పష్టం చేశారు. తమ పార్టీ నాయకులు కూడా అలాంటి ధోరణికి దిగవద్దని శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అయితే తాను తీసుకున్న ఈ నిర్ణయాన్ని వైసీపీ నేతలు అలుసుగా తీసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఏడాది కాలంగా నియోజకవర్గంలో డ్రగ్స్ విక్రయాలు, బెట్టింగ్‌లు, ఇసుక మాఫియాలు ఎక్కువయ్యాయని, వెంటనే వాటన్నింటినీ ఆపేయాలని హెచ్చరించారు. ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు దళితుల భూములు ఆక్రమించారని, వెంటనే వాటిని వదిలేయాలని సూచించారు. రూరల్ నియోజక వర్గంలో ఇచ్చిన హామీలన్నింటినీ చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో తన కుటుంబ సభ్యులతోపాటు తన తమ్ముడు గిరిధర్‌రెడ్డి ఎంతో అండగా నిలిచాడని చెబుతూ కోటంరెడ్డి భావోద్వేగానికి గురయ్యారు.



## రాష్ట్రంలో ప్రజాపాలన

**● టీడీపీ నాయకుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

**నెల్లూరు(క్రైం), జూన్ 5:** రాష్ట్రంలో దుర్మార్గపు పాలన పోయి ప్రజాపాలన వస్తోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎన్నికల టీడీపీ కూటమి గెలుపుతో నగరంలోని పప్పులవీధిలో ఆర్కేటి శేషయ్య ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఇందులో పాల్గొన్న కోటంరెడ్డి మాట్లాడుతూ వ్యాపారులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పొంగూరు నారాయణ నగరంలో భారీ మెజారిటీతో గెలవడం జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నారాయణ మంత్రి కాబోతున్నారని జిల్లా ప్రజల కష్టాలు తీరుస్తారన్నారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడో రోజు నుంచే తన పోరాటం మొదలైందని, అప్పటి నుంచి కార్యకర్తల్లో ధైర్యం నింపి ప్రజాక్షేత్రంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సంబరాల్లో కొండా ప్రవీణ్, గురు బ్రహ్మం, అన్నపూర్ణ, విజయ, మల్లికా తదితరులు పాల్గొన్నారు.


కోటంరెడ్డికి మిఠాయి తినిపిస్తున్న నాయకుడు



**లోకేష్‌ను కలిసిన బీద**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను బుధవారం ఉండవల్లిలోని నివాసంలో మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో విజయం సాధించినందుకు పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు.

## శ్రీధర్‌రెడ్డికి శుభాకాంక్షలు

**నెల్లూరు రూరల్, జూన్ 5 :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి టీడీపీ యువజన నాయకుడు వేలూరు కల్యాణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన యువకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి శ్రీధర్‌రెడ్డిని సత్కరించారు. జగన్‌మోహన్‌రెడ్డి మిడిసిపాటుతనానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు.



## మాదిగల ఓట్లతోనే వైసీపీ ఓటమి : సుబ్బయ్య

**నెల్లూరు(హరనాథపురం), జూన్ 5 :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగలు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గుచూపి మూకుమ్మడిగా ఓట్లు వేయటంతో వైసీపీ రాక్షస పాలన అంతమైందని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పందిటి సుబ్బయ్యమాదిగ తెలిపారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. వైసీపీ పాలనలో మాదిగల సంక్షేమాన్ని నీరుగార్చారని ఆరోపించారు. జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితోపాటు టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించిన మాదిగలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణపై సానుకూలంగా స్పందించి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని, దానిని నిలబెట్టుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు, మాదిగలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు కలెక్టర్, ఎస్పీ, అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షుడు కాకి శ్రీనివాసులు, కనికేశ్వరరావు, పలిగిలి చిన్నయ్య, వెంకట రమణయ్య, తాటిపర్తి రఘు, దగ్గోలు రాజు తదితరులు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న సుబ్బయ్య మాదిగ

## నారాయణ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**నెల్లూరు(వైద్యం), జూన్ 5 :** ఎన్నికల్లో నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి పొంగూరు నారాయణ ఘన విజయం సాధించిన సందర్భంగా నారాయణ సతీమణి రమాదేవి బుధవారం నారాయణ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తమ మనుమళ్లతో రోగులను కలిసి పండ్లు అందజేశారు. ఆమె మాట్లాడుతూ నారాయణ ఎమ్మెల్యేగా 72,489 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందటం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు ప్రజలు నారాయణను ఎంతో ఆదరించారన్నారు. వారు కోరుతున్నట్లు నగరంలో ఆగిన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి, అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, అపరేషన్స్ హెడ్ రామారావు, సీఎఫ్‌వో సురేష్, ఏజీఎం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు పంచుతున్న రమాదేవి

## ప్రజాతీర్పును స్వాగతిస్తున్నాం

**● మాజీ మంత్రి కాకాణి**

**నెల్లూరు (విద్య), జూన్ 5 :** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు రుణపడి ఉంటామని చెప్పారు. ఎవరూ అధైర్యపడ వద్ద ని, భవిష్యత్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అధికారంలో లేకపోయినా ముున్ముందు ప్రజాసేవలో మమేకమై ప్రజల్లోనే ఉంటామన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు.


ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచిన సందర్భంగా అభిమానులు నగరంలోని నర్తకి సెంటర్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎన్‌బీకే ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్, సిటీ ప్రెసిడెంట్ ఏ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో 'విశ్వసాయి' విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు (విద్య), జూన్ 5 :** విశ్వసాయి విద్యాసంస్థల విద్యార్థులు నీట్ యూజీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపారని ఆ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. అన్నమయ్య సర్కిల్‌లోని విశ్వసాయి కళాశాలలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నీట్‌లో 720 మార్కులకు తమ విద్యార్థులు ఎస్ దీక్షిత 658 మార్కులు, కే ప్రేమ్‌సాయి 636, ఎం యశ్వంత్ కుమార్ 632, కే పూజిత 626, వై గురుచంద్రిక 625, డీహెచ్‌వీఎస్ సాయిశ్రియ 620, పీ శ్లోకారెడ్డి 612, జీ సత్య కార్తికేయ శర్మ 600 మార్కులు సాధించారని చెప్పారు. మొత్తం 1110 మంది ఎంబీబీఎస్, బీడీఎస్‌లో చేరేందుకు అర్హత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్ పర్సన్ రుక్మిణి, వైస్ చైర్మన్ జీ కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి : ఆర్ఐవో

**నెల్లూరు (విద్య), జూన్ 5 :** పర్యావరణా న్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీకే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్ బోర్డు ఆర్ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని డీకే కళాశా లలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యం లో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణ, కాలుష్య నివారణకు విద్యా ర్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణ కుమారి, ప్రసన్న, భారతి పాల్గొన్నారు.

**విశ్వసాయి ఎస్‌కేఆర్ పాఠశాలలో...**

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని డీఈవో పీవీజే రామారావు తెలిపారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని విశ్వసాయి ఎస్ఆర్‌కే పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అనంతరం డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు ఇంజనీర్ రాజశేఖర్, ఎస్ఎస్ఏ ఏఎంవో సుధీర్‌బాబు, సీఎంవో పెంచలయ్య, జిల్లా నేషనల్ గ్రీన్ కోఆర్డినేటర్ భక్తవత్సలబాబు నాయుడు, బాలభవన్ డైరెక్టర్ సుభద్రా దేవి, జీ శ్రీనివాసులు, నారాయణ పాల్గొన్నారు.

**ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు**

**నెల్లూరు (సాంస్కృతికం) :** నగరంలోని సంతపేట ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు పూర్తయ్యాయి. బుధవారం అభిషేకాలు, సింహ వాహన సేవ జరిగాయి.

## దోమల నివారణే లక్ష్యం

**● జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ**

**నెల్లూరు(వైద్యం), జూన్ 5 :** జిల్లాలో దోమల నివారణే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖలోని మలేరియా విభాగం కృషి చేస్తోందని ఆ విభాగం జిల్లా అధికారి హుస్సేనమ్మ తెలిపారు. బుధవారం నగరంలో సుబేదారుపేటలోని మాగుంటనగర్‌లో దోమల ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించారు. దోమల నియంత్రణ, దోమల వల్ల కలిగే వ్యాధులపై స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో నీటి గుంటలను పూడ్చాలని, దోమలు గుడ్లు పెట్టేందుకు నీటినిల్వలు లేకుండా చూడాలని కోరారు. రాత్రిపూట దోమలు ఇళ్లలోకి రాకుండా వేపాకు పొగ వేయాలని, తప్పనిసరిగా దోమ తెరలు ఉపయోగించాలని సూచించారు. దోమకాటుతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతిమ, షబ్నా, మాధవి, శ్రీధర్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్ధలతో మాసశివరాత్రి

**నెల్లూరు (సాంస్కృతికం):** నగరంలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మాస శివరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష పూజలు, భువనేశ్వరి అమ్మవారికి పూలంగిసేవ చేశారు. రాత్రి చిన్న రథంలో శివపార్వతులకు ప్రాకారోత్సవం జరిగింది. కాగా, మహాత్మాగాంధీనగర్ కృష్ణ మందిరంలో కొలువైయున్న భవానీ శంకర స్వామికి మాస శివరాత్రి వేడుకలు జరిగాయి. రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, విశేష అలంకారం, పూజలు జరిగాయి.

**ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక**

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు, ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

నెల్లూరు ఏసీఎం - 9985411424







# టెన్షన్..టెన్షన్!

## వైసీపీ వీరవిధేయ పోలీసు అధికారుల్లో మొదలైన ఆందోళన

తిరుపతి(నేరవిభాగం), జూన్ 5: ఐదేళ్ళుగా వైసీపీ నాయకులు చెప్పిందే వేదంగా భావించి వారితో అంటకాగిన పోలీసు అధికారులు, సిబ్బందిలో గుబులు మొదలైంది. తమ భవిష్యత్తు పట్ల ఆందోళన పెరిగింది. బదిలీలతో సరిపెడతారా లేక ఏకంగా విచారణలు, కేసులు కూడా ఉంటాయా అనే చర్చ ఆ వర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది.కొందరు దీర్ఘకాలిక సెలవులపై వెళ్ళి పోవడానికి రంగం సిద్ధం చేసుకుంటుండగా మరికొందరు ఇప్పటికే సిక్ లీవులు పెట్టేస్తున్నారు. 'నాయకుల మాటలు విని కొన్ని చోట్ల కేసులు బనాయించడం తమ నెత్తి మీదకు తెచ్చుకున్నట్లు అయిందని కొందరు అధికారులు వాపోతున్నారు. తాము పెట్టిన కేసుల మీద మళ్ళీ విచారణ మొదలైతే చిక్కుల్లో పడతామని...అదే జరిగితే ఉద్యోగాలు కూడా కోల్పోవడం జరగొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకరిద్దరు కరడుగట్టిన అధికారులు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఇప్పటికీ ఉండడం విశేషం. 'ఏమవుతుంది....మహా అంటే ట్రాన్స్‌ఫర్ చేస్తారు.. లేకుంటే వీఆర్.. అదీ కాకుంటే సస్పెన్షన్.. ఇంతే కదా. ' అని తిరుపతి కేంద్రంగా ఉండే అధికారులు ఇద్దరు వ్యాఖ్యానిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.

### కొందరిలో ఆనందం

మరోవైపు ఐదేళ్లుగా ఉనికి కరువై ఉద్యోగాలు చేసుకుంటూ గడిపిన కొందరు టీడీపీ అధికారంలోకి రావడంతో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. వేధింపులు.. సాధింపులతో సతమతం అయిన వీరు.. 'కష్టపడి పనిచేసే వారికి ఇంక గుర్తింపు వుంటుందబ్బా ' అంటున్నారు. తమ పనితీరుకు తగ్గ పోస్టింగ్ ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పోలీసు అధికారులు తిరుపతి జిల్లాలో పదుల సంఖ్యలో వున్నట్లు సమాచారం.

## సత్యవేడు

# సెంటిమెంట్ పదిలం

- ఇక్కడ గెలిచే పార్టీదే అధికారం

సత్యవేడు, జూన్ 5: సత్యవేడులో గెలిచే పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్న సెంటిమెంట్ ఈ ఎన్నికల్లో కూడా కొనసాగింది. ఉమ్మడి ఏపీలో టీడీపీ ఆవిర్భావం తరువాత 2009 ఎన్నికల్లో మినహా అన్ని ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపడుతూ వస్తోంది. ఇందుకు నిదర్శనంగా 1983లో టీడీపీ అభ్యర్థి తలారి మనోహర్ గెలుపొందగా రాష్ట్రంలో టీడీపీ అధికారం చేపట్టింది. 1985లో మధ్యంతర ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎం.సురాజ్ గెలుపొందగా టీడీపీదే అధికారం, 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సి.దాసు గెలుపొందగా ఆ పార్టీ అధికారం చేపట్టింది, 1994లో టీడీపీ అభ్యర్థి ఎం.సురాజ్ గెలుపొందగా టీడీపీ అధికారంలోకి వచ్చింది, 1999లో టీడీపీ అభ్యర్థి శివప్రసాద్ గెలుపొందగా టీడీపీ అధికారం కొనసాగింది. 2004లో కాంగ్రెస్ అభ్యర్థి నారాయణస్వామి గెలుపొందగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2009లో మాత్రం టీడీపీ అభ్యర్థి హేమలత గెలుపొందగా కాంగ్రెస్ పార్టీయే అధికారం చేపట్టింది. 2014లో విభజిత ఏపీలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి తలారి ఆదిత్య గెలుపొందగా ఆ పార్టీ అధికారం చేపట్టింది. 2019లో వైసీపీ అభ్యర్థి ఆదిమూలం గెలుపొందగా వైసీపీ అధికారం చేపట్టింది. ప్రస్తుత ఎన్నికల్లో ఆయనే టీడీపీ తరపున గెలుపొందగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారం చేపడుతుండడం విశేషం.

## సాధించాను నాన్నా!



ముద్దుకృష్ణమ రాజకీయ వారసత్వాన్ని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ముందుకు తీసుకెళుతున్నారు.మంగళవారం రాత్రి నగరి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే డిక్లరేషన్ అందుకున్న భానుప్రకాష్ కుటుంబసభ్యులతో కలిసి రామచంద్రాపురం మండల పరిధిలోని వెంకట్రామాపురం చేరుకున్నారు.తన తండ్రి, మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడికి సమాధి వద్ద ఘన నివాళి అర్పించడంతో పాటు డిక్లరేషన్‌ను సమాధిపై ఉంచి కొద్దిసేపు ప్రార్థనలు చేశారు.నామినేషన్ దాఖలుకు ముందు కూడా ఆయన తండ్రి సమాధి వద్ద పత్రాలను కాసేపు ఉంచి ఆర్వో కార్యాలయానికి బయల్దేరిన విషయం తెలిసిందే.

-పుత్తూరు అర్బన్



## తిరుమల ఘాట్‌లో జీపు బోల్తా

### ఆరుగురు భక్తులకు తీవ్రగాయాలు

తిరుమల, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటిఘాట్ రోడ్డులో బుధవారం ఓ జీపు అదుపుతప్పి బోల్తాపడడంతో ఆరుగురు భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 11 మంది భక్తులు శ్రీవారి దర్శనం ముగించుకుని బుధవారం ఉదయం జీపులో తిరుమల నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. 24వ మలుపు వద్ద జీపు అదుపుతప్పి పిట్టగోడను ఢీకొనడంతో బోల్తాపడింది.జీపులో వున్న ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా, మరికొందరు స్వల్పగాయాల పాలయ్యారు.వారంతా కేకలు వేయడంతో వెనుకవస్తున్న వాహనదారులు క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో తిరుపతిలోని రుయాస్పత్రికి తరలించారు.ట్యాక్సీ డ్రైవర్ కునికిపాటే ప్రమాదానికి కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# రుయాస్పత్రికి ప్రత్యేక అడ్మిన్



## మే 20న బాధ్యతలు స్వీకరించిన కనక నరసారెడ్డి

తిరుపతి (వైద్యం), జూన్ 5: ఎస్వీ వైద్య కళాశాల (ఎస్వీఎంసీ)తో పాటు దానికి అనుబంధంగా ఉన్న రుయాస్పత్రికి ప్రత్యేక అడ్మినిస్ట్రేటర్ పోస్టును సృష్టించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వైసీపీ ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా మార్చి 10న జీవో విడుదల చేసింది. తిరుపతి ఆర్డీవోగా పనిచేసిన కనకనరసా రెడ్డిని రుయా అడ్మిన్‌గా నియమించినట్టు ఉత్తర్వులో పేర్కొంది. ఆ మేరకు గత నెల 20న వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఎన్నికల క్రతువు ముగిసిన అనంతరం బుధవారం రుయా అధికారులను కలిశారు. గతంలో ఆస్పత్రి వర్కింగ్ ఛైర్మన్‌కు కేటాయించిన ఛాంబర్‌ను ఏర్పాటుచేసే పనిలో యంత్రాంగం ఉంది. స్విమ్స్, బర్డ్ ఆస్పత్రులపై టీటీడీ జేఈవో పర్యవేక్షణ ఉన్నట్టు రుయా, ఎస్వీఎంసీ పరిపాలనా బాధ్యతలను ఐఏఎస్ స్థాయి అధికారికి అప్పగించాలని వైసీపీ ప్రభుత్వం భావించింది. అయితే ఇందుకు వైద్యకళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ స్థాయిలో ఉన్న అధికారులు విముఖత చూపుతుండటంతో ఇది వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఎన్నికల ముందు తీసుకున్న నిర్ణయం కొనసాగుతుందా? లేదా రద్దవుతుందా? అన్న చర్చ జరుగుతోంది.



మొదటి విజేతను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది

## 'ఎవరు గెలిచినా మీదే గెలుపు'

# విజేత గూడూరువాసి

ఆంధ్రజ్యోతి కార్యాలయంలో లక్కీడ్రా

నలుగురు విజేతల ఎంపిక

నెల్లూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి) : 'శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు?' అనే అంశంపై ఆంధ్రజ్యోతి నిర్వహించిన లక్కీడ్రాకు పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాల్లో ఏ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందుతుందో పాఠకుల నుంచే అంచనాలు వేస్తూ కూపన్లు స్వీకరించింది. అలా వచ్చిన వేలాది కూపన్ల నుంచి బుధవారం సాయంత్రం నెల్లూరులోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. మొదటి విజేత గూడూరులోని హాస్పిటల్ రోడ్డులో ఉన్న ముంగర రవి అనే చందాదారుడు ప్రథమ బహుమతి కింద 10వేల రూపాయలు గెలుచుకున్నారు. అలాగే మూడు ద్వితీయ బహుమతులను నెల్లూరులోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పి.గాయంత్రి, నెల్లూరులోని వేదాయంపాళెం త్యాగరాజనగర్‌కు చెందిన తోటపల్లి వెంకటసుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేటకు చెందిన వంకా రఘురామయ్య గెలుచుకున్నారు. వీరికి రూ.5వేల చొప్పున బహుమతులను త్వరలో అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజరు కె.హరికృష్ణ, ఎడిషన్ ఇన్‌చార్జి జి.రామకృష్ణ, సర్క్యులేషన్ ఇన్‌చార్జి ఆర్.నాగేశ్వరరావు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజరు రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుమూర్తి ఎలా గెలిచారంటే..!

## కూటమి నుంచి క్రాస్ ఓటింగే వరప్రసాద్ కొంప ముంచింది

### తిరుపతి ఎంపీ ఫలితంపై జోరుగా చర్చలు



వరప్రసాద్



గురుమూర్తి

తిరుపతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థులే ఘన విజయం సాధించినా కూటమి భాగస్వామి అయిన బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ఓడిపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఏడు అసెంబ్లీ స్థానాల్లోని అసెంబ్లీ అభ్యర్థులకూ, ఎంపీ అభ్యర్థికీ పడిన ఓట్ల తేడాను పరిశీలిస్తే క్రాస్ ఓటింగ్ జరిగిందనేది స్పష్టమవుతోంది. ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులందరి ఆధిక్యత కలిపి 1.90 లక్షలు కాగా ఇంచుమించు అంతే ఆధిక్యతతో గెలవాల్సిన కూటమి (బీజేపీ) ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు 14వేలకు పైగా తేడాతో ఓటమిపాలయ్యారు.ఈ ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ వైసీపీ అభ్యర్థుల కంటే ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులకు వచ్చిన మొత్తం ఓట్లు 7.40 లక్షలు కాగా ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావుకు మాత్రం 6.08 లక్షలు మాత్రమే వచ్చాయి. అంటే 1.32 లక్షల ఓట్లు తగ్గాయి. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చూస్తే గూడూరులో ఎమ్మెల్యే అభ్యర్థి కంటే 24,996 ఓట్లు, సూళ్ళూరుపేటలో 20,575 ఓట్లు, సర్వేపల్లిలో 20,396 ఓట్లు, సత్యవేడులో 19,540 ఓట్లు, శ్రీకాళహస్తిలో 18,100 ఓట్లు, వెంకటగిరిలో 17,390 ఓట్లు, తిరుపతిలో 11,421 ఓట్లు చొప్పున ఎంపీ అభ్యర్థికి తక్కువగా వచ్చాయి. గత ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా వైసీపీ నుంచీ గెలిచిన వరప్రసాదరావు తాజా ఎన్నికల్లో నోటిఫికేషన్ సమయంలో బీజేపీలో చేరి తిరుపతి ఎంపీ టికెట్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. అందువల్ల కూటమి శ్రేణుల్లో లోలోపల అసంతృప్తి రగిలిన ఫలితంగానే క్రాస్ ఓటింగ్ జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభంజనం కొనసాగి 21 ఎంపీ స్థానాలు గెలుచుకున్నా చేజేతులా మరొక ఎంపీ సీటు పోగొట్టుకున్నామన్న వేదన కూటమి వర్గాల్లో వ్యక్తమవుతోంది.

| స్థానం | చెల్లిన ఈవీఎం ఓట్లు | వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓట్లు | వైసీపీ ఎంపీ అభ్యర్థి ఓట్లు | వైసీపీ ఎంపీ అభ్యర్థికి అదనపు ఓట్లు | కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఓట్లు | కూటమి ఎంపీ అభ్యర్థి ఓట్లు | కూటమి ఎంపీ అభ్యర్థికి తగ్గిన ఓట్లు |
|---|---|---|---|---|---|---|---|
| గూడూరు | 192117 | 80929 | 96690 | 15,761 | 100844 | 75848 | 24996 |
| సర్వేపల్లి | 193913 | 86249 | 96754 | 10,505 | 102243 | 81847 | 20396 |
| సత్యవేడు | 183150 | 81311 | 94417 | 13,106 | 84626 | 65086 | 19540 |
| శ్రీకాళహస్తి | 206536 | 77575 | 88347 | 10,772 | 119554 | 101454 | 18100 |
| సూళ్ళూరుపేట | 201186 | 81362 | 90252 | 8,890 | 109724 | 89149 | 20575 |
| తిరుపతి | 189502 | 60950 | 63727 | 2,777 | 121205 | 109784 | 11421 |
| వెంకటగిరి | 196991 | 87262 | 96515 | 9,253 | 102716 | 85326 | 17390 |
| మొత్తం | 13,63,395 | 5,55,638 | 626702 | 71,064 | 7,40,912 | 608494 | 1,32,418 |



ఆస్పత్రి ఆవరణలో నిరుపయోగ వస్తువులు

శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నానాటికీ తీసికట్టుగా తయారైంది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోగుల సేవకు దూరమైంది. కార్పొరేట్‌కు దీటుగా సేవలందించాలని టీడీపీ ప్రభుత్వం నెలకొల్పిన ఈ ఆస్పత్రి దయనీయస్థితికి చేరుకుంది. కనీస వసతులూ కొరవడడంతో రోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అధికారుల ఇష్టారాజ్యం దీనికి శాపమైంది. టీడీపీ ప్రభుత్వం మళ్లీ ఏర్పాటు కానున్న నేపథ్యంలో ఆస్పత్రికి పూర్వ వైభవం వస్తుందని ప్రజానీకం ఎదురుచూస్తోంది.

- శ్రీకాళహస్తి

## శ్రీకాళహస్తి ఆస్పత్రికి

# నిర్లక్ష్యపు సుస్తీ!

- టీడీపీ ప్రభుత్వ హయాంలో విశేష సేవలు
- నేడు కనీస వసతులు కూడా కరువు
- అదనపు భవన నిర్మాణంలో అవినీతి రోగం
- అందుబాటులో లేకుండా వైద్యుల ఇష్టారాజ్యం

### నాడు విశేష వైద్య సేవలు

శ్రీకాళహస్తిలో 1999లో అప్పటి టీడీపీ ప్రభుత్వం వంద పడకలతో ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసింది. మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దీని ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. శ్రీకాళహస్తి వాసులకే కాకుండా సత్యవేడు, సూళ్ళూరుపేట,నాయుడుపేట, వెంకటగిరి నియోజకవర్గాల రోగులకూ ఈ ఆస్పత్రి అండగా ఉండేది. నిరంతరం విశేష శస్త్రచికిత్సలు జరిగేవి. ఉచిత డయాలసిస్ కేంద్రం మెరుగైన సేవలందించేది.

### కాంగ్రెస్ హయాంలో కష్టాలు మొదలు

2004లో కాంగ్రెస్ పభుత్వం వచ్చాక ఆస్పత్రికి ఒడిదొడుకులు మొదలయ్యాయి. పదేళ్లపాటు ప్రభుత్వం అసలు శ్రద్ధ చూపకుండా గాలికొదిలేసింది. 2014లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక బొజ్జల చొరవతో 16మంది స్పెషలైజేషన్ డాక్టర్లను నియమించారు.ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే విభాగాలకు పరికరాలను సమకూర్చారు.దాతల సాయంతో అంబులెన్సు సమకూర్చారు. ఆస్పత్రిలో ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని నెలకొల్పారు. దీంతో కిడ్నీ బాధితులు ఉచితంగా వైద్యసేవలు పొందారు. ఆస్పత్రిలో అప్పట్లో ఓపీ సంఖ్య 1,200 వరకూ నమోదయ్యేది. ఇప్పుడు ఆ సంఖ్య 300కు పడిపోయింది.

### జగన్ పాలనలో ఆస్పత్రిపై నిర్లక్ష్యం

2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆస్పత్రి అధికారుల్లో అలసత్వం అలుముకుంది. అడిగేవారే లేకపోవడంతో వైద్యుల ఇష్టారాజ్యమైంది. కొత్త హాజరు విధానంతో చుట్టపుచూపుగా మారిపోయారు. ప్రైవేటు క్లినిక్కులు నిర్వహిస్తూ ఓపీకి రావడమే తగ్గించేశారు. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ ఆస్పత్రిలో ఉండడం లేదనే విమర్శలున్నాయి. శస్త్రచికిత్సల సంఖ్య కూడా 90శాతానికి పైగా పడిపోయింది.

### నాడు-నేడులో అవినీతి చూడు..

నాలుగేళ్ల క్రితం నాడు-నేడు కింద ఆస్పత్రిలో రూ.12కోట్లతో ప్రారంభించిన పనులు అరకొరగానే మిగిలిపోయాయి. ఈ పనుల్లో భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలున్నాయి.నాణ్యతాలోపాలే అందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. గతేడాది నవంబరులో వర్షాలకు కొత్త అదనపు అంతస్తు నుంచి పెద్ద లీకేజీలు బయటపడ్డాయి. చిన్నపిల్లల వార్డు, ఆర్ఎంవో గదిలో రికార్డులు కూడా తడిసిపోయాయి. పలుచోట్ల ఏసీలు అమర్చలేదు. కాన్పుల గదిలో ఏసీతప్పని సరి. నాసిరకం వాల్‌పైప్స్ అమర్చడంతో గోడ నుంచి టైల్స్ పెచ్చులూడుతున్నాయి. స్థలం కేటాయించినా లిఫ్టు పనులు ప్రారంభించలేదు. కొన్ని పనులు చేయకుండా వదిలేశారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేసి ధృవీకరించాకే అధికారులు పనులను ప్రారంభించాలి. కానీ ఎన్నికల కోడ్‌కు వారం రోజుల ముందు వైసీపీ నేతలు, ఆస్పత్రి అధికారులు ఆదరాబాదరాగా అదనపు అంతస్తుకు ప్రారంభోత్సవం చేసేశారు. పనులు పూర్తికాకుండానే ప్రారంభోత్సవం చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



నిరుపయోగంగా జనరేటర్

### నర్సింగ్ వ్యవస్థ నిర్వీర్యం

- అత్యవసర విభాగం వద్ద గత టీడీపీ ప్రభుత్వం నెలకొల్పిన ఆర్వో ప్లాంట్ ఏడాది క్రితం మరమ్మతులకు గురైనా పట్టించుకోవడంలేదు. స్థానికంగా బోరు నుంచి ప్లాస్టిక్ ట్యాంకులో సరఫరా చేసే నీరే రోగులకు దిక్కయింది.. ఆ తాగునీటి కుళాయి నాచుతో దర్శనమిస్తోంది.
- ఏడాది క్రితం పాతజనరేటర్ తొలగించి కొత్తది ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. కరెంటుపోతే అంధకారం అలుముకుంటోంది. దోమలతో రోగులు అల్లాడిపోతున్నారు.
- ఉద్యోగులకు విధులు కేటాయించే అధికారులు ఆస్పత్రి సొంత సామ్రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైసీపీ నేతల సిఫార్సులుంటే ఏ పనీ చేయకుండానే జీతం పొందే వీలు కల్పించారు.
- కీలకమైన అధికారులకు ఇంటికి వెళ్లి సేవలందించే ఓ హెడ్‌నర్సుకు మూడేళ్లుగా నైట్ డ్యూటీ వేయడంలేదనే విమర్శలున్నాయి.
- ఫార్మసీ నుంచి కొందరు అధికారులు మందులను క్లినిక్‌లకు తరలించుకుపోతున్నట్లు ఆరోపణలున్నాయి.
- కాన్పుల కోసం ఉపయోగించే ఆక్సిటోషిన్ సూదులను ఒక అధికారి విచ్చలవిడిగా ఇంటికి తీసుకువెళ్లడం బహిరంగ రహస్యమైంది.
- కీలక అధికారికి చనువుగా ఉండే ఐదుగురు స్టాఫ్ నర్సులకు సరైన విధులు కేటాయించడంలేదు. నర్సింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు.



పనిచేయని ఆర్వోప్లాంట్

## సహకరించిన వారికి రుణపడి ఉంటా: పాశం



సునీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న చదలవాడ హరిబాబు తదితరులు

గూడూరు, జూన్ 5: తన గెలుపునకు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక గ్రూప్‌థియేటర్లలో అధినేత చదలవాడ హరిబాబు ఆధ్వర్యంలో బలిజ అభ్యుదయ సేవాసంఘం నాయకులు పాశంను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తన విజయంలో బలిజ సంఘ నాయకులు కీలకపాత్ర పోషించారన్నారు. పార్టీకలకు అతీతంగా ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉంటానన్నారు. కూటమి ద్వారా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేకూరు తుందన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, వేమా భాస్కర్, పి.ప్రకాష్‌రావు, వెంకటేశ్వర్లు, చంద్రనీల్, వి.శివకుమార్, బాబు, పెళ్లి ఉదయ్‌భాస్కర్, పూర్ణచంద్రరావు, ఎం.వీ.రమణయ్య, వెంకటేశ్వర్లు, జి.విజయ తదితరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు సునీల్‌కుమార్‌ను సన్మానించి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

## రాక్షస పాలనను తరిమికొట్టారు: టీడీపీ

సూళ్లూరుపేట, జూన్ 5: ఐదేళ్ల రాక్షస పాలనను ప్రజలు ఓటురూపంలో తరిమికొట్టారని టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎప్పుడు ప్రశాంతంగా ఉండే సూళ్లూరుపేటలో వైసీపీ పాలనలో గంజాయి పారిందన్నారు. నెలవల విజయశ్రీ గెలుపు నాయకుల సమష్టి కృషితోనే సాధ్యమైం దన్నారు. పార్టీ బీసీసెల్ నాయకుడు పెరుమాల్‌తో కలిసి చెంగాలమ్మ ఆల యం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వి.జనార్దన రెడ్డి, వి.మహేష్‌రెడ్డి, నాపా మునిరాజా, బి.విజయలక్ష్మి, బాలయ్య, శారద, వి.మురళిరెడ్డి తదితరులు ఉన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం

- నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం



నెలవలను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

నాయుడుపేట టౌన్, జూన్ 5: రాష్ట్రంలో గత 5 సంవత్సరాలుగా జరిగిన అరాచక పాలనకు ప్రజలు ఓటుతో చరమగీతం పాడారని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు నెలవల సుబ్రహ్మణ్యంను సన్మానించారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ... వైసీపీ పాలనతో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆదవరం నాగూరయ్య, రాజశేఖర్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, కుబేరు మణి, దార్ల రాజేంద్ర, సుబ్బారావు, నారాయణ, రవి, చెంచయ్య తదితరులు ఉన్నారు.

## టీడీపీ నాయకుల సంబరాలు



కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

చిల్లకూరు, జూన్ 5: పెంచలకోన ఆలయ పాలక కమిటీ మాజీ చైర్మన్ తానంకి నానాజీ నివాసం వద్ద పాశం సునీల్ విజయం సాధించ డంపై టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, కేక్ కట్‌చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ పాశం సునీల్‌కుమార్ గెలుపునకు కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వైసీపీ అచారకాలతో, అవినీతి అక్రమాల పాలనతో విసిగిపోయిన ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిల్లకూరు పటాభిరామిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, తానంకి సతీష్, బెల్లంకొండ మల్లికార్జున్, రాజేంద్ర, శివ, దినేష్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాము, వినోద్, రవి, శ్రీనివాసులు, ప్రవీణ్, నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తీరంలో టీడీపీ సంబరాలు

కోట, జూన్ 5 : మండల పరిధిలోని సముద్రతీర ప్రాంతమైన కొత్తపట్నంలో బుధవారం టీడీపీ నేతలు, గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు అత్యధిక సీట్లు సాధించినందుకు కొత్తపట్నంలో టీడీపీ నాయకులు బాణాసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా కేక్‌ను కట్‌చేసి ఒకరిని ఒకరు తినిపించుకుంటూ నినాదాలు చేశారు. అనంతరం మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు తిరుమూరు మురళి, టీఎన్‌టీయూసీ నాయకులు చెంగల్‌రావు, అనూక్, కుమారి వెంకయ్యగౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాడతా

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి



వైసీపీ నాయకులతో కలిసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేట, జూన్ 5: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతానని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల తీర్పే తమకు శిరోధార్యమన్నారు. తనను ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా ఆదరించిన నాయకులకు, కార్యకర్తల కు, అభిమానులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కే.దీపిక, డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ టి.జనార్దన రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ టి.సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులపై కత్తితో దాడికి యత్నం


వరదయ్యపాళెం, జూన్ 5: ఎన్నికలల్లో వైసీపీ ఘోరంగా ఓటమిపాలవడంతో ఆ పార్టీ కార్యాకర్త టీడీపీ నాయకులపై కత్తితో దాడికి యత్నించిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు... మండలంలోని సంతవేలూరులో టీడీపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ మంగళవారం రాత్రి తన కుటుంబసభ్యులతో కలిసి తన ఇంటి ముందు మాట్లాడుతుండగా అదే గ్రామానికి చెందిన బండార నరేష్ మద్యం మత్తులో పరుషదజాలంతో ధూషించాడు. సుధాకర్ కుమారుడు దీక్షిత్ జోక్యం చేసుకుని వారించాడు. అంతు చూస్తానంటూ తన వెంట తెచ్చుకున్న కత్తితో దీక్షిత్‌పై దాడికి యత్నించాడు. స్థానికులు అడ్డుకుని నరేష్‌ను పోలీసులకు అప్పగించారు. కాగా, మంగళవారం రాత్రి ఫిర్యాదు చేయగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. ఏఎస్‌ఐ షణ్ముగం వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

## పరస్పర దాడి కేసు నమోదు

వరదయ్యపాళెం, జూన్ 5: మండలంలోని తొండంబట్టు పంచాయతీ నాగనందాపురంలో మంగళవారం రాత్రి టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకుంటుండగా పాతకక్షల నేపథ్యంలో వైసీపీ నాయకులు వాగ్వాదానికి దిగారు. ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ సందర్భంగా చెంగల్రాయులు, అతని కుమారులు రవిచంద్ర, వెంకటేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. తమపై సురేష్, మహేశ్వరి, చిరంజీవి దాడి చేశారని బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే చెంగల్రాయులు, రవిచంద్ర, వెంకటేష్ తమపై దాడి చేయడంతో గాయాల పాలైనట్లు సురేష్ కూడా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

# టీడీపీకే పట్టం కట్టిన పట్టణవాసులు

గూడూరు అర్బన్, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో గూడూరు పట్టణవాసులు టీడీపీకే పట్టం కట్టారు. నియోజకవర్గ పరిధిలో గూడూరు పట్టణంతోపాటు, గూడూరు మండలం, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలున్నాయి. ఈ ఎన్నికల్లో గూడూరు పట్టణంలో టీడీపీకి అత్యధిక మెజార్టీ వచ్చింది. వాకాడు మండలంలో వైసీపీకి స్వల్ప మెజార్టీ మినహా అన్ని మండలాల్లో టీడీపీ ఆధిక్యతను ప్రదర్శించింది. గూడూరు పట్టణంలో 86 పోలింగ్ బూత్‌లు ఉండగా 54,037 మంది ఓటు వేశారు. ఇందులో టీడీపీకి 32,625 ఓట్లు, వైసీపీకి 18,334 ఓట్లు వచ్చాయి. దీంతో 14,291 ఓట్ల మెజార్టీ టీడీపీ దక్కించుకుంది. మూడింట రెండు వంతుల మెజార్టీ పట్టణవాసులే ఇచ్చారు. గూడూరు మండలంలో 30 పోలింగ్ బూత్‌లలో 20,896 ఓట్లకు గానూ టీడీపీ 10,498 ఓట్లు, వైసీపీకి 9,552 ఓట్లు పడ్డాయి. ఇక్కడ టీడీపీకి 946 ఓట్ల మెజార్టీ వచ్చింది. చిల్లకూరు మండలంలో 46 పోలింగ్ బూత్‌లలో 32,006 ఓట్లు ఉండగా టీడీపీకి 15,534, వైసీపీకి 14,509 ఓట్లు పడ్డాయి. ఇక్కడ టీడీపీకి 1,025 మెజార్టీ వచ్చింది. కోట మండలంలో 52 పోలింగ్ బూత్‌లలో పోలైన 33,763 ఓట్లలో టీడీపీకి 17,696, వైసీపీకి 14,265 ఓట్లు పోలవగా 3,431 ఓట్ల మెజార్టీని తెలుగుదేశం సాధించింది.



చిట్టమూరు మండలంలో 44 పోలింగ్ బూత్‌లలో 27,671మంది ఓటుహక్కును వినియోగించుకోగా టీడీపీకి 13,080 ఓట్లు రాగా వైసీపీకి 12,337 ఓట్లు పడ్డాయి. ఇక్కడ టీడీపీకి 743 ఓట్ల మెజార్టీ వచ్చింది. వాకాడు మండలంలో 36 పోలింగ్ బూత్‌లలో 25,113 మంది ఓటు హక్కును వినియోగించుకోగా టీడీపీకి 11,411 ఓట్లు రాగా వైసీపీకి 11,932 ఓట్లు రావడంతో వైసీపీకి 521 ఓట్ల మెజార్టీ సాధించింది. దీంతో నియోజకవర్గంలో అన్ని చోట్లా టీడీపీ మెజార్టీ సాధించగా ఒక్క వాకాడులో మాత్రం వైసీపీకి మెజార్టీ వచ్చింది.

### ఎంపీ ఓట్లలో భారీగా క్రాస్ ఓటింగ్

గూడూరు: నియోజకవర్గంలో ఎంపీ ఓట్లలో ప్రజలు భారీగా క్రాస్ ఓటింగ్ వేసినట్లు ఫలితాల్లో స్పష్టమవుతుంది. ఎమ్మెల్యే ఓటు కూటమికి, ఎంపీ ఓటు వైసీపీకి వేసినట్లు వెల్లడైంది. కూటమి తరుపున గూడూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా పాశం సునీల్‌కుమార్ పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 21,192 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈవీఎంలలో పాశంకు 1,00,844, వైసీపీ అభ్యర్థి మురళీధర్‌కు 80,929 ఓట్లు వచ్చాయి. అయితే ఎంపీకి క్రాస్ ఓటింగ్ జరిగినట్లు ఓటింగ్ సరళి ద్వారా అర్థమవుతోంది. తిరుపతి ఎంపీగా బీజేపీ నుంచి వరప్రసాదరావు ఓటమి పాలయ్యారు. గూడూరు నియోజకవర్గంలో వరప్రసాద్‌రావుకు 75,848 ఓట్లు వచ్చాయి. వైసీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి 96,690 ఓట్లు వచ్చాయి. దీంతో గూడూరు నియోజకవర్గంలో వైసీపీ ఎంపీకి 20,842 ఓట్లు మెజార్టీ వచ్చింది. నియోజకవర్గంలో ఎక్కువమంది ఎంపీ ఓటు వైసీపీకి, ఎమ్మెల్యే ఓటు టీడీపీకి వేసినట్లు తెలుస్తోంది. గూడూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్‌కు 9,424 ఓట్లు, నోటాకు 2,954 ఓట్లు వచ్చాయి. దీంతో కూటమి ఎంపీ అభ్యర్థి వరప్రసాద రావు ఓటమికి క్రాస్ ఓటింగ్ కారణమైనట్లు తెలుస్తోంది.

# సూళ్లూరుపేటలో భారీ వర్షం







సూళ్లూరుపేట జీఎన్‌టీ రోడ్డులో మార్కెట్ సెంటర్ వద్ద, ఆర్టీసీ బస్టాండు వద్ద జలమయమైన రోడ్డు - గూడూరు స్టేడియంలో నిలిచిన వర్షపునీరు

సూళ్లూరుపేట, జూన్ 5: సూళ్లూరుపేటలో బుధవారం ఉదయం ఉక్కపోతతో ప్రజలు అల్లాడారు. మధ్యాహ్నం ఒకసారిగా ఆకాశం మేఘావృతమై కారు మబ్బులు కమ్ముకొని ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షానికి రోడ్లన్ని జలమయమయ్యాయి. జీఎన్‌టీ రోడ్డులో కూరగాయల మార్కెట్ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు వర్షపు నీరు రోడ్ల పై నిలిచిపోవడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. రైల్వేస్టేషన్‌కు వెళ్లేదారిలో మోకాటి లోతు నీరు నిలబడడంతో అవస్థలు తప్పలేదు. మార్కెట్ వీధి, వినాయకుడి గుడి సెంటర్, బాహుజీ వీధి నుంచి జీఎన్‌టీ రోడ్డులో వాననీటితో కలిసి మురుగు పొంగి ప్రవహించింది.

### గూడూరులో మోస్తరు వర్షం

**గూడూరు**: పట్టణంలో బుధవారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ ఉన్నా మధ్యాహ్నం 2.30గంటలకు ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులు వీచాయి. గంటపాటూ వర్షం కురిసింది. దీంతో స్థానిక ఏఎరెడ్డి ప్రభుత్వస్టేడియం, ఆర్టీసీ బస్టాండు రోడ్డు, ఐసీఎస్ రోడ్డు, త్యాగరాజవీధి, కుమ్మరవీధుల్లో రోడ్లపై వర్షపు నీరు నిల్వచేరింది. వర్షం కురవడంతో గ్రామీణప్రాంతాల్లోని నిమ్మ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### బాలాయపల్లిలో చిరుజల్లులు

**బాలాయపల్లి**: రుతుపవనాల ప్రవేశంతో బుధవారం మండలంలో చిరుజల్లులు కురిశాయి. ఎండ తీవ్రతతో నిమ్మ చెట్లను కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చెట్లు ఎండు ముఖం పడుతున్న తరుణంలో చిరుజల్లులు కురవడంతో నిమ్మ రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

**కోట**: మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి పొద్దుపోయే వరకు జల్లులు పడుతూనే ఉన్నాయి. ఎండలతో సతమతమవుతూ వచ్చిన ప్రజలు ఈ వర్షంతో ఉపశమనం పొందారు. కోట, విద్యానగర్, వెంకన్నపాళెం, తిన్నెలపూడి, గూడలి, తదితర గ్రామాల్లో ఎడగారు వరి, వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు ఊరటనిచ్చింది.

## టీడీపీతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ: ఎమ్మెల్యే విజయశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న విజయశ్రీ

సూళ్లూరుపేట, జూన్ 5: రాష్ట్రప్రభుత్వ దౌర్జన్యాలు, అరాచకాలతో ప్రజలు విసిగిపోయారని ప్రజాస్వామ్య పరిరక్షణ టీడీపీతోనే సాధ్యమని భావించి వైసీపీని నేలమట్టం చేసేలా ఎన్నికల్లో తీర్పునిచ్చారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, టీడీపీ నేత కొండేపాటి గంగాప్రసాద్ అన్నారు. బుధవారం గంగాప్రసాద్ నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. రాష్ట్రం అధోగతి పాలవడం చూసి వైసీపీకి గుణపాఠం చెప్పాలనే ఎక్కడెక్కడో ఉన్న తెలుగువారు ఓటు వేసేందుకు పోటెత్తారన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతో సాధ్యమన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకాటి నారాయణ రెడ్డి మాట్లాడుతూ... డబుల్ ఇంజిన్ సర్కారుతో ఇసుక, మైనింగ్, ల్యాండ్ మాఫియాలకు పాల్పడ్డ వారిని వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి టి.సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షు, కార్యదర్శులు ఏ.రమేష్, ఏజీ కిషోర్, నాయకులు బొమ్మన్ శ్రీధర్, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్నికై తొలిసారి సూళ్లూరుపేటకు విచ్చేసిన విజయశ్రీని సన్మానించి అభినందనలు తెలిపారు.

### ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా



**నాయుడుపేట**: వైద్యవృత్తిలో కొంతమందికి సేవ చేయగలుగుతాం... రాజకీయంగా అయితే అన్ని వర్గాలకు సేవ చేవవచ్చన్న ఉద్దేశంతోనే ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా అందించిన సేవలను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చానని విజయశ్రీ అన్నారు. నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నెలవల విజయశ్రీకి భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధికి తోడ్పతానన్నారు. జి.సుధీర్‌రెడ్డి, ఏ.సుధీర్, ఎన్.సుబ్బారావు, దార్ల రాజేంద్ర, నారాయణ, రవి, కన్నెమ్మ, సుజాత, సూరి తదితరులు విజయశ్రీకి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు



సూళ్లూరుపేట, జూన్ 5: పట్టణంలోని బాలాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న హనుమజ్జయంతి ఉత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు వీరాంజనేయస్వామి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం స్వామివారిని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. రాత్రి గ్రామోత్సవం నేత్ర పర్వంగా సాగింది. ఆయా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకుడు లక్ష్మీనారాయణ, శ్రీధర్, కాకి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

గూడూరు అర్బన్, జూన్ 5: ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి రామరాజు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సెంటర్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటిని పొదుపు వాడుకోవడంతోపాటూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో గోపి, ప్రవీణ, వాణి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నెల్‌క్యాస్ట్ కర్మాగారంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శ్రీరామ్, వెంకటేషన్, పళణిమురుగన్, శివకుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు యువత నడుం బిగించాలి

వెంకటగిరి, జూన్ 5: పర్యావరణ పరిరక్షణకు యువత నడుం బిగించాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల లీగల్ కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, కృషీవిజ్ఞాన కేంద్రంలో కేంద్ర అధిపతి డాక్టర్ బీజీ రాజులు మొక్కలు నాటారు.

**కోట** : పర్యావరణ పరిరక్షణలో ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని సీడీపీవో (స్త్రీశిశు సంక్షేమ అధికారి) మునికుమారి కోరారు. మండల పరిధిలోని తిన్నెలపూడి, లక్ష్మక్కకండ్రిగ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఆయా కార్యక్రమాలలో సీడీపీవో మునికుమారి పాల్గొని మొక్కలను చిన్నారులకు దత్తత ఇచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని కలసికట్టుగా నిషేధిస్తామన్నారు. ప్లాస్టిక్ వస్తువులలో తినుబండరాలు, భోజనాలు చేయరాదన్నారు. ఇందుకోసం ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కీలకపాత్ర పోషించాలన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

గూడూరు అర్బన్, జూన్ 5: పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయంలో బుధవారం రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్రమహిళా మండలి సహకారంతో దివ్యాంగులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, విష్ణువందన, జమునమ్మ, లక్ష్మి, అనిత, సుధీర్, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బురదమయంగా బాలాయపల్లి ఆర్టీసీ బస్టాండు



బాలాయపల్లి, జూన్ 5: చిన్నపాటి వర్షానికే బాలాయపల్లి బస్టాండు బురదమయమవుతోంది. దీంతో బస్టాండులోకి బస్సులు రాకుండానే వెళ్లిపోతున్నాయి. ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డు పైకి పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. బస్టాండులో గోతులను పూడ్చాలని అధికారులను ప్రయాణికులు పలుమార్లు కోరినా పట్టించుకోలేదని వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండులోని గోతులను పూడ్చాల్సి ఉంది.

## సునీల్‌కు నాయకుల శుభాకాంక్షలు

చిట్టమూరు, జూన్ 5: ఎమ్మెల్యేగా విజయం సాధించిన పాశం సునీల్‌కుమార్‌ను చిట్టమూరు మండల టీడీపీ కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్టమూరు నుంచి భారీగా కార్యకర్తలు గూడూరుకు చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వి.గోపాల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, ఎం.జనార్దన రెడ్డి, బి.హరికృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కోసం పట్టం కట్టారు

కోట, జూన్ 5: కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి గ్రామాలను సస్యశ్యామలంగా మార్చిన పాశం సునీల్‌కుమార్‌కు నియోజకవర్గ ప్ర జలు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించి చరిత్ర తిరగరాశారని చిట్టమూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఉద్దూరు రాజగోపాల్ అన్నారు. ఆయన చేసిన సేవలకు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే పదవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇచ్చారన్నారు. ఆయన ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం జరగాలని రాజగోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో క్యాన్సర్ రోగి ఆత్మహత్య

శ్రీకాళహస్తి, జూన్ 5: అనారోగ్యంతో తిరువీధుల శ్రీనివాసులు(48) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వటౌన్ పోలీసుల కథనం మేరకు... శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన శ్రీనివాసులు అవివాహితుడు. ప్రైవేటు పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. పదేళ్ల క్రితం నోటి క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డాడు. తీవ్ర అనారోగ్యంతో మనస్తాపం చెంది ఇంటి వద్ద బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన బంధువులు, కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా: విజయశ్రీ



ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని సత్కరిస్తున్న పేరం సోదరులు

పెళ్లకూరు, జూన్ 5: తనపై నమ్మకం ఉంచి రాత్రీ పగలు కష్టపడి తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని సూళ్లూరుపేట టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం ఆమె తిరుపతి నుంచి నాయుడుపేటకు వస్తుండగా మార్గ మధ్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. పెళ్లకూరు వద్దకు రాగానే టీడీపీ నాయకులు పేరం రమేష్ నాయుడు, మధుసూదన నాయుడు ఆధ్వర్యంలో గుమ్మడికాయలతో దిష్టి తీశారు. తన తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం బాటలో నడుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.వి.శేఖర్‌నాయుడు, కృష్ణమ నాయుడు, సిద్దులయ్యనాయుడు, హరినాయుడు, వెంకటతేజ, సందీప్, యుగంధర్, పరశురాం, కన్నలి వాసు, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాధానాయుడు, హరినాయుడు తదితరులు ఉన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యేలను కలసిన కల్యాణ్‌రెడ్డి



కోటంరెడ్డితో కల్యాణ్‌రెడ్డి

పెళ్లకూరు, జూన్ 5: కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ యువ నేత వేలూరు కల్యాణ్‌రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ఏటీఎం కార్డు మార్చి రూ.20వేల చేతివాటం

నాయుడుపేట టౌన్, జూన్ 5 : పట్టణంలోని గడియారం సెంటర్ సమీపంలో ఓ ఏటీఎంలో కార్డు మార్చి రూ.20వేలు అపహరించినట్లు బాధితురాలు అనురాధ తెలిపారు. పిచ్చిరెడ్డితోపులో నివాసం ఉంటున్న అనురాధ నగదును డ్రా చేసేందుకు ఏటీఎంకు చేరుకుంది. అదే సమయంలో అక్కడ ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి నగదు తీసి ఇవ్వమని కోరింది. తన పిన్ నెంబరు తెలిపింది. నగదు రాలేదంటూ సదరు వ్యక్తి ఆమెకు చెప్పారు. అలాగే తన ఏటీఎం కార్డును ఆమెకు ఇచ్చి అనురాధ కార్డును తీసుకెళ్లిపోయాడు. కొంత సమయం తరువాత రూ.20వేల నగదు తన ఖాతా నుంచి డ్రా అయినట్టు అనురాధ మొబైల్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన ఆమె స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

## పిడుగుపాటుకు యువకుడి మృతి



చెందు (ఫైల్ ఫొటో)

దొరవారిసత్రం, జూన్ 5: మండలంలోని తొగరాముడి పొలాల్లో మంగళవారం సాయంత్రం పిగుడుపాటుకు గురై ఆ గ్రామ గిరిజన కాలనీకి చెందిన పెప్పల చెందు(17) మృతి చెందాడు. గ్రామానికి సమీపంలో గేదలను మేపుతుండగా వానతోపాటు ఉరుములు, మెరుపులు పడ్డాయి. ఆ సమయంలో పిడుగుపడటంతో షాక్‌కు గురయ్యాడు. గేదెలను తోలుకుని వెళ్లిన చెందు రాత్రి 10 గంటలైనా ఇంటికి చేరకపోవడంతో కుటుంబీకులు గాలించారు. పొలాల్లో నిశ్చలంగా పడిఉన్న చెందును సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టు పేర్కొన్నారు. ఈక్రమంలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. సెల్‌ఫోన్ వినియోగించడం వల్లే పిడుగుపాటుకు గురై మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

### ఇంటి ముందు టపాకాయలు పేల్చాడంటూ...

## టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్త దాడి

ఓజిలి, జూన్ 5: మండలంలోని నగుటూరు వడ్డిపాళెంలో మంగళవారం రాత్రి టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్త దాడి చేశాడు. ఓజిలి ఎస్ఐ రవిబాబు కథనం మేరకు... గ్రామానికి చెందిన జి.శీనయ్య తన ఇంటి ముందు టపాకాయలు కాల్చుకుంటున్నాడు. ఇదే సమయంలో ఆయన ఇంటికి ఎదురుగా ఉన్న టి.జయరామయ్య అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఈక్రమంలో వారి మధ్య మాటామాటా పెరిగి దాడికి దిగారు. జయరామయ్యకు మద్దతుగా మరికొందరు చేరి శీనయ్యపై కర్రలతో దాడి చేయగా తలకు తీవ్ర గాయమైంది. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీనయ్య నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## బూదనంలో ఘర్షణ: ఆరుగురిపై కేసు నమోదు

చిల్లకూరు, జూన్ 5: మండలంలోని బూదనం గ్రామంలో బుధవారం పలువురి మధ్య వివాదం ఘర్షణకు దారితీసింది. పోలీసుల కథనం మేరకు... గ్రామానికి చెందిన ప్రవీణ్, సుబ్బయ్య మంగళవారం రాత్రి మద్యం తాగి వెంకటేశ్వర్లు, రాజా, శ్రీనివాసులు, ఏడుకొండలు, కె.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసులుతో వాగ్వాదానికి దిగారు. బుధవారం సుబ్బయ్య, ప్రవీణ్‌తో ఆరుగురు గొడవకు దిగారు. అంతేకాకుండా ప్రవీణ్‌పై దాడి చేశారు. దీనిపై ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆరుగురిపై కేసు నమోదు చేశారు.

## విద్యుదాఘతంతో రెండు మేకల మృతి

వరదయ్యపాళెం, జూన్ 5: మండలంలోని సాధనవారి పాళెంలో విద్యుదాఘాతంతో రెండు మేకలు మృతిచెందాయి. గ్రామంలో ఓ విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉండటమే కాకుండా విద్యుదాఘాతం జరుగుతోందని గత యేడాది గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమలో పాలకులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని బాధితుడు చెంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశాడు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బుధవారం రెండు మేకలు విద్యుదాఘాతంతో మృతిచెందినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. వాటిని కాపాడేందుకు అక్కడే ఉన్న ఓ యువకుడు యత్నించగా పలువురు హెచ్చరించడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపాడు.

## పర్యావరణాన్ని పరిరక్షించు కుందాం

గూడూరు అర్బన్, జూన్ 5: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని న్యాయవాది కోటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి సంరక్షిస్తే పర్యావరణాన్ని కాపాడు కోవచ్చ న్నారు. కృష్ణయ్య, ప్రసాద్, బాలప్రదీప్, ఈశ్వరయ్య, మెహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.